స్థాపితము 1938 రిజిస్టరు నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 232 :: హైదరాబాద్, మంగళవారము 5-9-1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

K 101510

కర్నూలు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అరెస్టు

లంచం తీసుకుంటుండగా పట్టుబడి

(మా. వి.) కర్నూలు, సెప్టెం 4: కర్నూలు పురపాలకసంఘ టౌను ప్లానింగు ఆఫీసరు నజీర్ అహమ్మద్ షరీఫ్ గత 8వ సాయంత్రము 4 గంటలకు స్థానిక న్యాయవాది శ్రీ ఆర్. శ్రీనాథ్ దగ్గర గృహనిర్మాణానికి మంజూరు చేసేందుకు రు. 100/-లు (పది రూపాయల నోట్లు) లంచము తీసుకొనే సందర్భంలో పట్టుకొన్నారు. శ్రీ షరీఫ్ విజయవాడ వాస్తవ్యులు, ఆయనకు విజయవాడలో నివాసాలు కలదు. ఈ పట్టణానికి గత 8న బదిలీ అయినారు. 20 నుండి డ్యూటీలో చేరినారు.

మద్యనిషేధం అమలుకు గడువు తేదీగా 1964 ఏప్రిల్ 1

న్యూఢిల్లీ, సెప్టెం 4: కేంద్ర మద్యనిషేధ సంఘ ద్వితీయ సమావేశములో నేడు ప్రసంగిస్తూ కేంద్ర హోం శాఖ మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ దేశమంతటా మద్యనిషేధము ప్రవేశపెట్టడానికి 1964 ఏప్రిల్ 1 ని గడువు తేదీగా పరిగణించవలసిందని సూచించారు. మూడో ప్రణాళికలోనే రాష్ట్రాలన్నీ గడువు తేదీ నిర్ణయించుకోవాలనీ వచ్చే మూడేళ్ళలోనే గడువు తేదీ ఉంచుకుంటే ఆపైన మద్యనిషేధము అమలును పరిశీలించేందుకు రెండేళ్ల వ్యవధి కూడా ఉంటుందనీ ఆయన అన్నారు.

రష్యా నిర్ణయం మార్చుకోడానికి ఈవారాంతంవరకూ అవకాశం

సింగరేణి కాలరీల నిర్వహణాధికారం

కేంద్రానికప్పజెప్పుటకు రాష్ట్ర ప్రభుత్వం సమ్మతించిందని ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 4

సింగరేణి కాలరీల విస్తరణ కార్యక్రమానికి రు. 20 కోట్ల పెట్టుబడిపెట్టి నిర్వహణాధికారాన్ని వహించుటకు కేంద్రం చేసిన ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించింది.

నేడు విలేఖరుల సమావేశములో ముఖ్య మంత్రి శ్రీ డి. సంజీవయ్య పై విషయాన్ని వెల్లడించారు. కేంద్ర ప్రతిపాదనకు రాష్ట్ర సమ్మతి తెలియజేయబడిందని, కొన్ని రక్షణలను పొందు విషయమై రాష్ట్రప్రభుత్వము యింకా పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

కాలరీలలో ప్రస్తుతం కేంద్రము 40 శాతం వాటాలను కలిగియున్నది. రాష్ట్ర ప్రభుత్వ వాటాధనం 58.82 శాతమున్నది. ప్రస్తుత 8 మిలియన్ టన్నుల వుత్పత్తిని తృతీయ ప్రణాళికాంతానికి 6 మిలియన్ టన్నులకు పెంచు వుద్దేశంతో విస్తరణ కార్యక్రమం తలపెట్టబడింది. అందువల్ల ఉద్యోగాలకు కూడా యిప్పటికన్నా రెట్టింపు అవకాశాలుంటాయి. ప్రస్తుతము యీకాలరీలలో 24 వేల మంది పనిచేయుచున్నారు.

కొత్తగూడెం ధర్మల్ స్టేషన్

కొత్తగూడెం సమీపాన ధర్మల్ స్టేషన్ నారంభించుటకు ప్రపంచ బ్యాంకు రు. 7 కోట్ల సహాయ మందజేస్తుందనుటలో సందేహము లేదని, బ్యాంకు ప్రతినిధులు యీప్రాంతాన్ని దర్శించినపుడు మిక్కిలి ప్రభావితులై రెండు స్టేషన్ల నారంభించినా సహాయ మందజేయుటకు సిద్ధమేనని తెలియజేశారని ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్రంలో వివిధ పరిశ్రమల స్థాపనకై పారిశ్రామిక వేత్తలకు సహాయ మందజేయుటకు తాను, తన ప్రభుత్వం సిద్ధమేనని, యిచట పరిశ్రమను స్థాపించుటలో యేవైన ఇబ్బందులున్నట్లు భావించిన పారిశ్రామిక వేత్తలతో తాను స్వయంగా కలిసి హామీలిచ్చుటకు వెనుకాడనని, పారిశ్రామిక వేత్తలందరికీ అన్ని సౌకర్యాలు సమకూర్చుటకు తప్పక ప్రయత్నిస్తానని ఆయన అన్నారు.

బంజరు భూముల పంపకం

బంజరు భూముల పంపకాన్ని ప్రస్తావించి యీవత్సరాంతానికి లభ్యమగు భూమినంతనూ పంపకము చేయువని పూర్తి చేయబడుతుందని, ప్రస్తుతము అందుబాటులోనున్నట్టి దాదాపు 24 లక్షల ఎకరాల బంజరుభూమిని పంపకము చేయు విషయమై తానెంతో ఆసక్తితో యున్నానని శ్రీ సంజీవయ్య చెప్పారు.

తెలంగాణాలో మద్యనిషేధం

తెలంగాణాప్రాంతంలో ఎక్సైజు వల్ల వచ్చు 9 కోట్ల ఆదాయాన్ని లెక్కలోకి తీసికొని తృతీయ ప్రణాళిక రూపొందించబడినందున యీ 5 యేండ్లలో మద్యనిషేధాన్ని అనులు పరచుట సంభవంకాదని, అలాగైన 9 కోట్ల లోటును పూడ్చుట చాలా క్లిష్ట సమస్యగా తయారైతూందని ఆయన అన్నారు. కేంద్రం సహాయపడినా మద్యనిషేధాన్ని తెలంగాణకు వర్తింపజేయుటకు పూర్వము రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తగా యోచించాల్సియుంటుందని ముఖ్యమంత్రి తెలిపారు.

సెప్టెంబర్ 12న సమ్మెజరుపాలని హైవేస్ ఉద్యోగులకు పిలుపు

హైదరాబాద్, సెప్టెంబర్ 4

తమ కోర్కెలపట్ల ప్రభుత్వంఅనుసరిస్తున్న విధానాన్ని వ్యతిరేకించుటకు ఆంధ్రప్రదేశ్ హైవేస్ ఉద్యోగులు సెప్టెంబర్ 12 న నిరసనసమ్మె జరుపాలని హైవేస్ ఉద్యోగులసంఘాధ్యక్షులు శ్రీ పి. లక్ష్మిదాస్ పిలుపునిచ్చారు.

ఆంధ్రకు 2.5 లక్షల కదుళ్లే ప్రత్యేకింపు

ముఖ్యమంత్రి విచారం

హైదరాబాద్, సెప్టెం 4

రాష్ట్రానికి అదనముగా మరో 2.5 లక్షల కదుళ్ళను కేంద్రం కేటాయించిందని, యింతవరకు వాటికై 7 లక్షల దరఖాస్తులందినవని నేడు విలేఖరుల సమావేశంలో ముఖ్యమంత్రి తెలిపారు.

ప్రతి జిల్లాలో ఒక స్పిన్నింగ్ మిల్ యేర్పాటు చేయుటకు ప్రయత్నం జరుగుతుందని, ఒక్క ప్రాజెక్టుకూడా లేని రాయలసీమకీవిషయంలో ప్రాధాన్యము యీయబడుతుందని, ప్రస్తుతం తలపెట్టబడిన స్పిన్నింగ్ మిల్ ప్రయివేటు రంగంలో నెలకొల్పబడుతుందని ఆయన అన్నారు.

ఆంధ్రకు కొద్ది కదుళ్ళనుమాత్రమే కేటాయించినందుకు ముఖ్యమంత్రి విచారం వెలిబుచ్చారు. బొంబాయికి 70 లక్షలు, మద్రాసుకు 80 లక్షల కదుళ్ళను కేటాయించి. ఆంధ్రకు 2.5 లక్షల కదుళ్ళే కేటాయించినందుకు ఆయన విచారపడ్డారు.

పంజాబీసుబా కైమధ్యవర్తిత్వం మాటేలేదు

ప్రభుత్వ విధానం యీవరకే స్పష్ట పరుపబడిందని తాత్కాలిక నాయకుడు శ్రీ మురార్జీ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెం 4

పంజాబీ సూబా విషయమై ప్రభుత్వ మధ్యవర్తిత్వ ప్రతిపాదనలు వేటినీ అంగీకరించే ప్రమేయమేలేదని నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీసమావేశములో తాత్కాలిక నాయకుడుగా వ్యవహరిస్తున్న కేంద్రార్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయి స్పష్టపరిచారని తెలుస్తున్నది.

పంజాబీసూబా సమస్య పార్లమెంటులో తుదముగా చర్చించబడిందనీ ప్రభుత్వము దృఢమైన దృక్పథాన్ని వెల్లడించిఉందనీ మురార్జీ తెలిపారు. ఇటువంటిఅంతరంగిక సమస్య విషయములో సమితికి ప్రతిపాదించాలంటూ మాట్లాడడము సబబు కాదన్నారు.

తూర్పు ఆఫ్రికా భారతీయులు, కాంగ్రెసు అభ్యర్థుల ఎంపిక సమస్యలు కూడా నేడు పార్టీ సమావేశములో చర్చించబడ్డాయని తెలుస్తున్నది. సెప్టెంబర్ 8న తిరిగి పార్టీ సమావేశం ఆరుగుతుంది. అప్పుడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి కూడా ప్రసంగిస్తారు.

నగరానికిమైసూరుగవర్నర్ రాక

హైదరాబాదు, సెప్టెం 4

సెప్టెంబరు 18వ తేదీన సాయంత్రం మైసూర్ గవర్నర్ బెంగుళూరునుంచి విమానములో హైదరాబాదుకు వస్తారు. మర్నాడు ఉదయము 10-15 గంటలకు విమానములో బెంగుళూరుకు తిరిగి వెళ్ళుతారు.

మాజీ పాలకుల బంధువులకు భరణాలు

అరోబరు 1 నుండి ఒరిస్సాలో నిలిపివేత

భువనేశ్వర్, సెప్టెం 4

ఒరిస్సాలో గల మాజీ సంస్థానాధిపతుల కుటుంబ సభ్యులకూ, బంధువులకూ యివ్వబడుతున్న అలవెన్సులన్ని నిలిపివేస్తూ రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయించింది. అక్టోబరు 1 నుండి యీ నిర్ణయము అమల్లోకి రాగలదు. దీని వల్ల 3.19 లక్షలు రాష్ట్రానికి మిగులుతుంది.

నేడీ విషయాన్ని ఒరిస్సా రెవిన్యూ మంత్రి శ్రీ నీలమణి రేట్రాయి అసెంబ్లీలో తెలిపారు.

హోటళ్ళ పనివేళలు

హైదరాబాదు, సెప్టెం 4

హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలోని హోటళ్ళు, రెస్టరెంట్లు, భోజనశాలలను యేరోజున కూడా ఉదయం 5 గంటలకు పూర్వం తెరువకూడదనీ రాత్రి 12-30 గంటల తరువాత తెరచి వుండకూడదని పోలీస్ కమీషనర్ ప్రకటిస్తున్నారు.

కాటుక నిరోధానికి రాయలసీమలో శాశ్వత చర్యలు

త్వరలో రాష్ట్ర, కేంద్రప్రతినిధులు చర్చించనున్నటు, ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, సెప్టెం 4

సాధారణంగా కాటుకానికి గురయ్యే రాయలసీమ ప్రాంతాలలో నిరోధానికై తీసుకోవాల్సిన శాశ్వత చర్యలను గూర్చి త్వరలో రాష్ట్ర, కేంద్ర ప్రతినిధులు చర్చలు జరుపుతారని నేడు విలేఖరుల సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తెలియజేశారు.

ఈ విషయంలో భారత ప్రభుత్వం రూపొందించిన పథకాలను పరిశీలించేందుకై రాష్ట్రప్రభుత్వానికి కేంద్రం ఆహ్వాన మంపిందట. ఒక మాసంలో చర్చలు జరుగవచ్చని ముఖ్యమంత్రి చెప్పారు.

మంత్రుల ప్రవర్తనపట్ల ముఖ్యమంత్రి ఆక్షేపణ

ప్రభుత్వం ప్రకటించినవిధానాలకు వ్యతిరేకంగా మాట్లాడినట్టి కొందరు మంత్రుల విషయంలో తీవ్రఆక్షేపణ తెలియజేయబడిందని శ్రీ సంజీవయ్య వెల్లడించారు. మంత్రివర్గ సభ్యులిద్దరు ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించిన విషయాలను ముఖ్యమంత్రితో ప్రస్తావించగా ముఖ్యమంత్రి పైవిధంగా చెప్పారు.

ఆంధ్ర చేనేత సహకారసంఘ వ్యవహారాలను దర్యాప్తు చేయుటకు ప్రభుత్వము తీసుకొన్న నిర్ణయానికి వ్యతిరేకంగా లఘు పరిశ్రమలమంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ కళాశాలల్లో స్థానాల కేటాయింపు విషయంలో ఆరోగ్య మంత్రి శ్రీ పి.వి.జి. రాజు వ్యతిరేక భావాలను వెల్లడించారు. ఈ విషయంలో యెట్టి చర్య సమంజసమో పరిశీలిస్తానని ముఖ్యమంత్రి చెప్పారు.

ఆదాయపుపన్ను కమీషనరు ప్రకటన

హైదరాబాదు, సెప్టెం 4

1962 - 63 అసెస్మెంటు సంవత్సరమునకు ఇన్‌కంటాక్సు చట్టం 18 - ఎ సెక్షనునను సరించి చెల్లించవలసిన అడ్వాన్సు పన్ను రెండవ వాయిదా గడువు సెప్టెంబరు 15 వ తేదీతో ముగియును. కావున, చట్టంలోని 18- ఎ (1) నిబంధనల ననుసరించి ఆదాయపు పన్ను ఆఫీసరు వారి అంచనాను బట్టి కాని, లేదా 18 ఎ (2) ప్రకారము వారివారి అంచనాలను అనుసరించి గాని, పాత అసెస్సీలందరు తమ అడ్వాన్సు పన్ను రెండవవాయిదాను పై తేదీ లోపల కట్టవలసి యున్నది. చట్టనిబంధనల ననుసరించి ఈ తేదీని పొడిగించుటకు వీలులేదు.

ఇదివరలో ఆదాయపు పన్ను చెల్లింపక క్రొత్తగా ఈ పన్నుకు అర్హులగువారు కూడ వర్తమాన సంవత్సరంలో ఈ పన్ను చెల్లించునంతటి ఆదాయము ఆర్జించినట్లయిన, ఇన్‌కంటాక్సు ఆక్టు 18 ఎ (8) సెక్షన్ ప్రకారముఅడ్వాన్సు పన్ను చెల్లించవలెను.

.....

వీధిబడుల గుర్తింపునకై ప్రభుత్వానికి ప్రముఖుల సూచనలు

తెలంగాణా వీధిబడిపంతుళ్ళ సభలో

హైదరాబాదు, సెప్టెం 4

తెలంగాణా వీధిపాఠశాలల ఉపాధ్యాయుల సంఘ మహాసభ గత నెల 27 న సికిందరాబాదులో జరిగింది. సికిందరాబాదు కేంద్ర సలహా సంఘ అధ్యక్షులు శ్రీ అనంత బుచ్చన్న జండా ప్రతిష్ఠ చేశారు. మధ్యాహ్నం జరిగిన విషయ నిర్ణయ సభకు శ్రీ వందేమాతరము వీరభద్రరావు అధ్యక్షత వహించారు. సాయంత్రము జరిగిన మహాసభకు శ్రీ వి. వీరభద్రరావు అధ్యక్షత వహించారు. సభికులకు శ్రీ అనంతబుచ్చన్న స్వాగతం చెప్పారు.

శ్రీ అనంతబుచ్చన్న చేసిన ప్రసంగములో నిర్బంధప్రాథమిక విద్యాపథకము అమలు జరిపిన కారణముగా 6-11యేండ్ల వయస్సుగల బాలబాలికలను ప్రభుత్వము యేర్పాటు చేసే పాఠశాలలకు పంపవలసిన పరిస్థితి ఏర్పడుతుందని చానివల్ల వీధి బడులు మూతపడే ప్రమాదము తటస్థించే సూచనలు కనపడుతున్నాయన్నారు. ఈ క్లిష్ట పరిస్థితిని తొలగించుటకు ప్రభుత్వము వీధిబడులకు కూడ పిల్లలను చదువు నిమిత్తము పంపవచ్చునని ఉత్తర్వులిస్తూ వీటికి కూడ ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు లభించునట్లు చేయాలని ఈ సంస్థల గుర్తింపు విషయములో కొన్ని షరతులు విధిస్తూ వీటి మనుగడను పరిరక్షించాలని ఆయన సూచించారు.

సభాధ్యక్షులు శ్రీ వీరభద్రరావు చేసిన ఉపన్యాసములో బోధనా విషయములో అనుభవము గడించిన వీధిబడిపంతుళ్ళ అర్హతను గుర్తించి విద్యార్హతను పొందుటకు నిర్ణీత పరీక్షలలో వీరు ఉత్తీర్ణులు కానడానికి కనీసము 3 సంవత్సరాలు వ్యవధి యివ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతము వున్న వీధిబడిపంతుళ్ళ సంఘాని కొక కేంద్ర సంఘాన్ని నెలకొల్పుకోవాలని ఆయన సలహా యిచ్చారు.

తర్వాత శ్రీయుతులు వి. పి. రాఘవాచారి ఎం. ఎల్. సి., శ్రీ సుబ్బారావు ఎం. ఎల్. సి., శ్రీ వందేమాతరం రామచంద్రరావు ఎం. ఎల్. ఏ. సభలో చేసిన ప్రసంగాలలో వీధిబడిపంతుళ్ళ సమస్యలు పరిష్కరించుటకయి కృషి చేయగలమని హామీ యిచ్చారు.

బ్రిటన్, అమెరికాల ప్రకటన

ఆపైన అణ్వస్త్ర ప్రయోగాలపై తమ స్వచ్ఛంద నిషేధాన్ని తాము ఉపసంహరించుకుంటామని తెలిపిడి

లండన్, సెప్టెం 4

ఈవారాంతములోగా వాతావరణంలో అణ్వస్త్రప్రయోగాల పునఃప్రారంభ నిర్ణయాన్ని రష్యా విరమించుకోని పక్షంలో తాము అణ్వస్త్ర ప్రయోగాలు జరుపరాదని స్వచ్ఛందంగా తీసుకున్న నిర్ణయాన్ని కూడా ఉపసంహరించుకుంటామని బ్రిటన్, అమెరికాలు నేడు రష్యాకు ఒక సంయుక్త పత్రము పంపుతూ తెలియజేశాయి. అణ్వస్త్రప్రయోగాల నిలుపుదలను కోరుతూ రష్యాకు కావించబడిన విజ్ఞప్తి ఆమోదింపబడుతుందనే విశ్వసిస్తున్నట్లు ఒక బ్రిటిష్ ప్రతినిధి అన్నాడు.

బ్రిటన్, అమెరికాలు కావించిన సూచనను సెప్టెంబరు 9 శనివారములోగా రష్యా ఆమోదించకపోతే ఇక ఆ సూచన రద్దయినట్లేనని కూడా బ్రిటిష్ ప్రతినిధి అన్నాడు. జెనీవా చర్చల్లో పాల్గొంటున్న రాజ్యం కాకపోయినప్పటికీ అణ్వస్త్రప్రయోగాలు చేయవద్దని ఫ్రెంచి ప్రభుత్వానికి కూడా తాము తెలిపామని ఆ ప్రతినిధి ఒక ప్రశ్నకు జవాబుగా అన్నాడు. గత ఏప్రిల్‌లో నాల్గో అణ్వస్త్ర ప్రయోగానంతరము ఇకతాము ప్రయోగాలు చేయమని ఫ్రాన్స్ ప్రకటించినందున వేరే విజ్ఞప్తి అనవసరమని భావించబడింది.

రష్యా యీ పక్షానికి సుముఖముగా జవాబివ్వకపోతే అణ్వస్త్ర ప్రయోగాలు మీరు కూడా ప్రారంభిస్తారా అన్న ప్రశ్నకు ఆ విషయము అప్పుడాలోచించ బడుతుందని బ్రిటిష్ ప్రతినిధి అన్నాడు. ఫ్రాన్స్ తప్పక రాజ్యము ఏదీ కూడా ప్రస్తుతం అణ్వస్త్రాలు ప్రయోగించగలిగలేదని కూడా ఆతడు అభిప్రాయము వెల్లడించాడు.

వాతావరణములో అణ్వస్త్ర ప్రయోగాల్ని నిషేధించాలన్న పాశ్చాత్య ప్రతిపాదనపై ఒప్పందము కుదుర్చుకొనే నిమిత్తము సెప్టెంబరు 9 న జెనీవాలో బ్రిటన్, అమెరికా రష్యాల ప్రతినిధులు సమావేశము కావాలని కూడా నేడు బ్రిటన్, అమెరికాలు ప్రతిపాదించాయి.

జూబ్లీ హాల్లో శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్య 4 వ తేదీ ఉదయం బహుమతి పత్రాల డ్రాకు ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం.

మాస్కో, వాషింగ్టన్లకు 'బెల్ గ్రేడ్ ప్రతినిధులు'

నెహ్రూ సుక్రుమాలను, సుకర్నో మోడిబోలను పంపడానికి సమాలోచనలు

బెల్ గ్రేడ్, సెప్టెం 4

ప్రపంచ ఉద్రిక్తతను సడలించేందుకై నెహ్రూ, కృశ్చేవ్‌లకు విజ్ఞప్తి చేస్తూ తటస్థ రాజ్యాల శిఖరాగ్రసమావేశ రాజ్యాల నుండి సందేశాలతో మాస్కోకు, వాషింగ్టన్‌లకు ప్రతినిధుల్ని పంపాలన్న ప్రతిపాదనపై బెల్ గ్రేడ్ సమావేశంలో అభిప్రాయభేదాలింకా పరిష్కారం కాలేదని తెలుస్తున్నది-

ఎలాగూ ప్రధాని నెహ్రూ బుధవారంనాడు మాస్కో వెళుతున్నారు కాబట్టి బెల్ గ్రేడ్ రాజ్యాలసందేశాన్ని ఆయనద్వారా మాస్కోకు పంపవచ్చునన్న ప్రతిపాదనతో బర్మాప్రధానిఉనునిన్న ఆర్గురు ప్రముఖుల చర్చల్ని నడిపించారు.

కానిఆతర్వాత ప్రెసిడెంట్ నాసర్, ప్రెసిడెంట్ సుకర్నోలు కలిసి గత పర్యాయంఐక్యరాజ్యసమితిసమావేశానికి అధిపతుల సమావేశాన్ని ఏర్పాటుచేసి మాస్కో కేకాదు వాషింగ్టన్‌కు కూడా ప్రతినిధివర్గాన్ని పంపాలని సూచన తెచ్చారు. ఈ సమావేశానికి బర్మా ప్రధానిని పిలువలేదు. ఈసమావేశంలో ప్రధానినెహ్రూ, ఘనాఅధ్యక్షుడు నుక్రుమాలు (ప్రస్తుతం యాల్టా ప్రాంతంలో ఉన్న తన భార్యనుతెచ్చుకోడానికి వెళ్లవలసి ఉంది) మాస్కోకు వెళ్లాలనీ, ప్రెసిడెంట్ సుకర్నో, మాలీ అధ్యక్షుడు మోడిలోకిటాలు వాషింగ్‌టన్‌కు వెళ్ళాలనీ ప్రతిపాదన తేబడింది.

(చివరి పేజీ చూడుడు)

శ్రీశైలం ప్రాజెక్టుపై ఇప్పటికి 39 లక్షల వ్యయం

ప్రాజెక్టు మంజూరీకై శ్రీ అల్లూరి ఆశాభావం

(స్వ వి.)

విజయవాడ, సెప్టెం 4

భారతదేశంలో అతిపెద్దగా విద్యుచ్ఛక్తిని లభింపజేసే శ్రీశైలం ప్రాజెక్టును ప్రణాళికాసంఘం ఎన్ని అడ్డంకులు ఇతరులు కలుగజేసినా లెఖ్ఖచేయక మంజూరు చేస్తుందని నా విశ్వాసము అని ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు సెప్టెంబరు 1 వ తేదీ ఉదయం విద్యుచ్ఛక్తిశాఖ సూపరింటెండెంటింగ్ ఇంజనీరు కార్యాలయ భవనానికి శంకుస్థాపన జరుపుతూ అన్నారు.

విద్యుచ్ఛక్తిని ముందుగా వ్యవసాయ పనులకుగాను పంపుసెట్లకు సప్లయి చేయాలనీ మెరక ప్రాంతాలలోని రైతులకు ప్రాముఖ్యత ఇవ్వాలనీ కూడా ఆయన అన్నారు.

చీఫ్ ఇంజనీరు శ్రీ వి. పరమస్వాగతం చెప్పారు

పబ్లిక్ వర్క్సుశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. వి. కాదర్ ఎలక్ట్రిసిటీ బోర్డు కార్యక్రమాన్ని వివరించారు.

శ్రీ సత్యనారాయణ రాజు తమ ప్రసంగంలో శ్రీశైలం ప్రాజెక్టును శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగాఉన్నప్పుడు ప్రారంభించామనీ ఇప్పటివరకు 39 లక్షల రూపాయలు ఖర్చు పెట్టామనీ చెప్తూ దీనికిరాష్ట్రపతిడాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆశీర్వాదబలం వున్నదని కూడా ఆయన అన్నారు.

సూపరింటెండెంటింగ్ ఇంజనీరు శ్రీ అహ్మద్ హుస్సేన్‌ఖాన్ అభినందనలు తెలిపారు.

అభ్యర్థులుగా పాతవారికే ప్రాముఖ్యత

వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయం విషయములో ఇప్పుడు వున్న ఆందోళనను తగ్గించి ప్రశాంత పరిస్థితులుసెలకొల్పడానికి రాజీకుదర్చడంద్వారా "వేడి"ని తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నవనీ చాదాపుగా 90 శాతం పాతవారికే స్థానాలు కేటాయిస్తామనీ ఒక వృద్ధ కాంగ్రెసువాది మా విలేఖరితో అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో అభ్యర్థుల లో రాజీ చాలావరకు కుదిరింది.

కాంగ్రెస్ ఎన్నికల పరిశీలకులు ఉయ్యూరు నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక కొరకు వచ్చారు. ఈనియోజకవర్గంనుండి మొత్తము 52 మంది మండల కాంగ్రెసు సభ్యుల్లోను దాదాపు 30 మంది, 22 మంది పంచాయతీబోర్డు అధ్యక్షులలో దాదాపు 28 మంది, శ్రీ కాకాని వెంకటరత్నం అభ్యర్థిత్వాన్ని బలపర్చినట్లుగా తెలుస్తోంది.

హైదరాబాదులో బహుమతి బాండ్ల డ్రా

ఫలితాల వివరాలు

హైదరాబాద్, సెప్టెం 4

బహుమతి బాండ్ల ఆయిదవ త్రైమాసిక డ్రాను హైదరాబాదులోని జూబిలీ హాలులో శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్య నేడు ప్రారంభించారు. ఈ సందర్భంలో ఆమె మాట్లాడుతూ, బహుమతి బాండ్ల పథకంక్రింద ఇప్పటివరకు లభించిన పెట్టుబడుల పరిస్థితి ప్రోత్సాహకరంగా వుందని అన్నారు. ఈ పథకంవల్ల చిన్న చిన్న పెట్టుబడిదార్లకు తమ మొత్తాలను ప్రయోజనకరంగా మదుపు చేసుకోడానికి వీలు కలిగిందని అన్నారు. తృతీయ ప్రణాళికలో తలపెట్టిన నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మొదలైన వివిధ పథకాలవల్ల ప్రజలకు ప్రయోజనం చేకూరగలదని చెప్తూ బహుమతి బాండ్ల అమ్మకం ద్వారా లభించిన మొత్తాలవల్ల ఈపథకాల నిర్వహణలో ప్రగతిశ్వానికి సహాయము లభించకలుగుతుందనిచెప్పారు. బహుమతిబాండ్ల విక్రయాన్నిగ్రామీణ ప్రాంతాలలో ప్రచారం చేయవలసిన అవసరాన్ని గురించి ఆమెనొక్కిచెప్తూ అయిదు రూపాయిల బాండ్లు కొనుక్కోవడానికి సమాజంలోని అన్నితరగతుల ప్రజలకు వీలుకలుగుతుందని అన్నారు. బహుమతి లభించిన కొన్ని బాండ్ల నెంబర్లు దిగువ పేర్కొనబడినాయి:-

(పడవ కాలం చూడుడు)

(ఎనిమిదవ కాలం తరువాయి)

"ఆ" వరుసలో 024598వ నెంబరుగల రూ.100లబాండుకురూ.25,000ల ప్రథమ బహుమతి లభించింది. ఇదే వరుసలోని 086466, 067749వ నెంబర్ల బాండ్లకు చెరి రూ. 10000ల చొప్పున రెండు ద్వితీయ బహుమతులు లభించాయి. చెరి రూ. 5000 ల చొప్పున యీ వరుసలోని దిగువ అయిదు నెంబర్లుగల బాండ్లకు అయిదుతృతీయ బహుమతులు లభించాయి: 089555, 007748, 009578, 095185, 019106

"ఎ", "ఇ" వరుసలో 857746 వ నెంబరుగల రూ. 5 బాండుకు రూ. 7500ల ప్రథమబహుమతి ఇదేవరుసలో 199684, 984202 నెంబర్లుగలబాండ్లకు చెరి రూ. 2500 ల చొప్పున రెండు ద్వితీయ బహుమతులు లభించాయి.

గోలకొండ పబ్లికేషన్స్ లిమిటెడ్ - హైదరాబాద్

సర్వసభ్య సమావేశపు నోటీసు

పై కంపెనీ యొక్క సర్వసభ్య సమావేశము కంపెనీ రిజిష్టర్డు కార్యాలయములో 28-9-1961 గురువారం సా॥ 5-0 గంటలకు ఈ దిగువ ఎజెండాను చర్చించుటకు గాను ఏర్పాటు చేయబడినదని ఇందుమూలమున కంపెనీ సభ్యులందరికి తెలియజేయడమైనది.

1. 31-3 1961 తో అంతమయిన సంవత్సరపు ఆడిటెడ్ అకౌంట్స్ జాబితాలను పరిశీలించి అంగీకరించుట.
2. 1962 ఆర్థిక సంవత్సరమునకు ఆడిటర్లను నియమించి వారి ప్రతిఫలము నిర్ణయించుట: ప్రస్తుతము రిటైరగుచున్న ఆడిటర్లు మెసర్స్: రాజారామ్ & కంపెనీ, చార్టర్డ్ అకౌంటెంట్స్ తిరిగి ఎన్నికకు అర్హులు.
3. చైర్మన్ అనుమతిన ఏ యితర విషయములైన చర్చించవచ్చును.

గోలకొండ పబ్లికేషన్స్ లిమిటెడ్

తేది: 6-9-61. తరపున

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల అనుమతిన,

(సం.) నరోత్తమ రెడ్డి

డైరెక్టర్.

ఆక్రమణల తొలగింపు చర్యలపై విరామ తీర్మానం

వచ్చే కార్పొరేషన్ సమావేశంలో

హైద్రాబాద్, సెప్టెంబర్ 4

ప్యాలీఫ్ బజారులో గుల్జార్ హౌస్ సమీపాన యిటీవల కార్పొరేషన్ సిబ్బంది తీసుకొన్న చర్యలను (ఆక్రమణల తొలగింపు) ప్రస్తావిస్తూ ఒక విరామ తీర్మానం యీ నెల 6 న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో ప్రవేశపెట్టబడుతుందని తెలుస్తున్నది.

మేయర్ శ్రీరామమూర్తి నాయుడు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రాంరెడ్డి, నర్సింగ్ ప్రసాద్ జైస్వాల్ లతో కలసి గత నెల 31 న గుల్జార్ హౌస్ ప్రాంతాన్ని సందర్శించారు. ఆ సమయంలో మేయర్ ప్రభృతులతో ఐక్య పౌర సమితి నాయకుడు జగజీవన్ ప్రసాద్ కూడా వున్నారు. సిబ్బంది తీసుకొన్న చర్యలను గురించి విచారణ జరుగుతుందని చెప్పి, దుకాణాలను తెరువవలసిందని మేయర్ ప్రభృతులు దుకాణదార్లకు విజ్ఞప్తి చేశారు. సిబ్బందిచే తొలగింపు చర్యలు తీసుకొన్న తావులలో పేరుకొనివున్న సామాను తీసివేయలేదు. ముందు జాగ్రత్తకొరకు ఆప్రదేశాలలో పోలీసు గస్తీ యేర్పాటు చేయబడినది

చార్ కమాన్ ప్రాఫ్ సంఘ కార్యదర్శి ఒక మెమొరాండాన్ని మేయర్ కు అయినవెంట పర్యటించ వచ్చిన ప్రముఖులకు మెమొరాండాలను అందచేశారు. ఈ ప్రాంతానికి చెందిన నగల వర్తకులు ముఖ్యమంత్రిని కలుసుకొని వాస్తవ పరిస్థితులను యీ సందర్భంలో వివరించ నిశ్చయించారని తెలుస్తున్నది. ——

భారతదేశములో 1959-60 లో 8,22,000 టన్నుల జనము

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

ప్రపంచము మొత్తము మీద 1959-60 లో 21,68,000 టన్నుల జనము పండినది. అందులో నూటికి 40వంతులు 8,22,000టన్నుల జనము భారతదేశములో పండినదని కామన్ వెల్తు ఆర్థికసంఘము తాలూకు "ఇండస్ట్రియల్ ఫైబర్స్" పత్రిక ప్రకటించినది.

1959-60లో చాలా కామన్వెల్తు దేశాలలో ప్రతి బాగా పండలేదు. 1958-59లో భారతదేశములో 2.017 మిలియన్లపౌన్లప్రతి కాగా1959-60లో 1601 మిలియన్ల పౌన్లప్రతి మాత్రమే అయినది. కామన్వెల్తుదేశాలన్నింటిలో కలిసి 2,558 మిలియన్ల పౌన్లప్రతి అయినది.

ప్రపంచం మొత్తంమీద 1959-60లో 5,612 మిలియన్ పౌన్ల ఉన్ని లభించగా కామన్వెల్తు దేశాలన్నింటిలో కలిసి 2,846 మిలియన్లపౌన్ల ఉన్ని లభించినది. భారతదేశములో 7,80,00,000 పౌన్ల ఉన్ని లభించినది.

హెచ్. ఇ. హెచ్. ది హుజూర్ నిజాం న్యాయసలహాదారు

మిస్టర్ సయ్యద్ వలీఉల్లా సాహెబ్ హుసేనీ

(అడ్వొకేటు) "అజీజ్ బాగ్" నూరుల్ ఉమ్రా బజారు (నూర్ ఖాన్ బజారు) హైదరాబాద్ దక్షిణ ఇట్లు వ్రాయుచున్నారు అందరివలెనే నేనును డాక్టర్ లుఖ్మాన్ గారు నేత్రపరీక్షా నిపుణునితో నా నేత్ర పరీక్షచేయించుకొని ఒక జోడు తీసికొనివాడగా అన్నివిధాలా నమ్మకమని పించినది. డాక్టర్ గారు మనస్ఫూర్తిగా కంటిపరీక్ష చేయుదురు. వారికి నమ్మకంఅనిపించినతర్వాతనే కంటి జోడు ఎన్నిక చేయుదురు. నా పరీక్ష సుమారు ముప్పావుగంట వరకు జరివినతర్వాతనే కంటిజోడు ఎన్నికచేసిరి వాటిని వాడినతర్వాత నాకు చాల సంతసము కలిగినది. లోగ ఒక ప్రఖ్యాత డాక్టర్ వద్ద తీసికున్న కంటిజోడువల్ల నా నేత్రములకు బరువుగా ఉండెను ఈ జోడు తప్పనెంబరు గలదిగా గుర్తింపబడెను దీనిపై నాకు నమ్మకమనిపించెను. నేను ఏలాటి అతిశయోక్తితో చెప్పను. సత్యముగా డాక్టర్ లుఖ్మాన్ గారు తన అనుభవమువల్ల చాల మందికి నేత్రవైద్య సేవ చేయుచున్నారు. వీరి విశాలానుభవమువల్ల చాల మందికి లాభము చేకూరుచున్నది. రోగిస్థుల నందరిని సమానముగా చూచి తగునలహా చెప్పుదురు. అందరి యెడ సమదృష్టితో నుందురు.

(సం॥ సయ్యద్ వలీఉల్లా)

మీరును తమ నేత్రపరీక్ష దేశపు ప్రఖ్యాతానుభవము గల డాక్టరుచే చేయించుకొని లాభపడగలరు మహిళలకు ప్రత్యేక వర్దాపర్పాటు కలదు. (సంస్థ)

ప్లవ సం॥ శ్రావణ బ॥ ఏకాదశి రా 10-6 పునర్వసు రా 1-44 ప ప 12-19 మొ; 2-6 వరకు (శాలివాహన శకము: 14-6-1883 5-9-1961 మంగళ వారము

"వేదాంత విదుఁడు దుర్లభుఁ డాదరము ప్రవృత్తి లక్షణాన్వితమగు ధర్మోదయమంద కలుగు నది లేదరయ నివృత్తిసౌఖ్య లీనత్వమునన్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

5 సెప్టెంబర్ 1961 మంగళ వారము

మద్య నిషేధ సమస్య

మద్యపానం, వ్యభిచారం, లంచగొండితనం, వరకట్నంలాంటి సాంఘిక దురాచారాల నిర్మూలనకు అనాదిగా కృషి జరుగుతూనే ఉంది. ఐనా ఈప్రయత్నంఅంతఫలవంతం కావటంలేదు. వివిధసంఘ సేవాసంస్థలు, అధికార స్థాయిలో ప్రభుత్వం సమాజానికే కళంకాలనదగిన ఈ దోషాల నిర్మూలనలో కృతకృత్యం కాలేకపోతున్నవంటే వానికిగల కారణాలేమిటి? ఇందుకు బాధ్యులెవరు అని ప్రశ్నించుకుంటే ప్రజలేనని ద్యోతకం కాకమానదు.

ప్రజాస్వామ్యం పుణ్యమా అని పార్లమెంటుకు రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికయిన ప్రజాప్రతినిధులు వివిధ క్రొంగ్రొత్త శాసనాల రూపొందించుటలోను ఉన్న వానికి సవరణలను ప్రతిపాదించి వానిలోగల లోపాలను తొలగించుటలోను విధి విరామం లేకుండాతమ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. రోజు రోజు కూకుప్ప తిప్పలుగా తయారయ్యే ఈ శాసనాల అమలుమాట దేవుడెరుగు వానిని చదివే ఓపిక, తీరిక ఎవరికీ లేకుండా పోవుతున్నది. ప్రజా జీవితపు అన్ని రంగాలను ఈశాసనాలు బంధించివేసి వ్యక్తి స్వేచ్ఛాస్వాతంత్ర్యాల పూర్తిగా మృగ్యంచేస్తున్నాయి.

మద్యపానం, వ్యభిచారం లాంటి సాంఘిక దోషాల నిర్మూలనకు గట్టి కృషి జరుగవలసినదే. ఈ దురాచారాలు అనాదిగా వస్తున్నాయని వానిని మనం నిర్మూలింప లేక పోతున్నామని అందువల్ల వీనిని శాసనరీత్యా నిర్మూలించడానికి కృషి చేయరాదని విజ్ఞులయిన వారెవ్వరూ అనజాలరు. ప్రస్తుతం శాసనాలలోగల లోపాల సవరించడం ద్వారా వీనిని సమర్థవంతంగా అమలు పరచడానికి గట్టి చర్యలు తీసుకున్నప్పుడే మనం ఆశించిన ఫలితాల పొందగలుగుతామనది నిర్వివాదాంశమైన సత్యము.

ఈ మద్య ఢిల్లీలో జరిగిన అఖిల భారత మద్యనిషేధోద్యమ కార్యకర్తల సదస్సులో మూడవ ప్రణాళికాంతానికి అన్ని రాష్ట్రాలలో మద్యనిషేధాన్ని అమలు పరచాలని ఒక తీర్మానం చేయబడింది. మద్యనిషేధాన్ని అమలు పరచడం వల్ల ప్రభుత్వ ఆదాయంలో వచ్చే లోటును ఇతర పన్నుల ద్వారా భర్తీచేయాలిగాని ఈ కారణంగా మద్యనిషేధం అమలును వాయిదా వేయరాదనికూడా సూచించడంజరిగింది.

సెప్టెంబరులో 2 లక్షల టన్నులచక్కెరవిడుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

సెప్టెంబరు నెలలో భారతప్రభుత్వం రెండు లక్షల టన్నుల పంచదారను విడుదల చేయడానికి నిర్ణయించింది. ఉత్తరప్రదేశ్, బిహార్, పంజాబ్ పంచదార ఫ్యాక్టరీలనుండి ఎట్టి నిర్బంధాలు లేకుండా అమ్మకానికై పంచదార విడుదల చేయబడుతుంది. ఈరాష్ట్రాలలోని ఫ్యాక్టరీలనుండి కొద్దిమొత్తం మాత్రం నిర్బంధాలు లేకుండా అమ్మకానికై పెట్టబడుతుంది.

రక్షాబంధన్, మిలాడ్ నబీ ఉత్సవాలు

మేడ్చెల్ ప్రభుత్వ బేసిక్ ట్రైనింగ్ స్కూలులో నిర్వహణ

మేడ్చెల్, సెప్టెం 4

మేడ్చెల్‌లోని ప్రభుత్వ బేసిక్ ట్రైనింగ్ స్కూలులో రక్షాబంధన్, మిలాడ్‌నబీ ఉత్సవాలు గత సోమవారంనాడు విద్యార్థులచే జరుపబడ్డాయి. ఈ కార్యక్రమాలకు సంస్థ ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. వి. రామకృష్ణరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంలో సయ్యద్ ఫియాజుద్దీన్, కురాన్ నుంచి కొన్ని అధ్యాయాలను చదివారు. శ్రీయుతులు మజీద్ ఖాన్, యాదవరెడ్డి ఎస్. ఏ. మజీద్, రామకృష్ణ ప్రభృతులు యీ రెండు పండుగుల ప్రాముఖ్యమునుగురించి వివరించి వీటివల్ల ఉభయ మతావలంబకుల మధ్య పరస్పర యేకీభావము సఖ్యము, సామరస్యము యేర్పడుటకు వీలున్నదన్నారు.

పాఠశాల విద్యార్థులచే భజన ఘజరాల్ మొదలయినవి నిర్వహించబడినవి. తర్వాత జరిగిన ముషాయిరాలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఉర్దూ కవి వజీర్ అహ్మద్ పాల్గొన్నారు.

నాగ ప్రాంతములో శాంతిభద్రతలు

పరిస్థితి అభివృద్ధి చెందుతున్నదని అస్సాం గవర్నర్ ప్రకటన

బొంబాయి, సెప్టెంబరు 4

గడచిన కొన్ని నెలల్లో నాగప్రాంతములో శాంతిభద్రతల పరిపోషణ చాలావరకు అభివృద్ధి చెందిందని అస్సాం గవర్నరు జనరల్ ఎస్. ఎమ్. శ్రీనగేశ్ తెలిపారు. గడచిన కొన్ని నెలలలో ఎక్కువ మంది దుండగులు మందుగుండు సామగ్రి పట్టుబడిందన్నారు.

ఈ సదస్సును ప్రారంభించిన కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి మద్యనిషేధం అమలువల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు కలిగే నష్టంలో సగభాగాన్ని ఐదు సంవత్సరాలవరకు కేంద్రం భరించగలదని తెలుపుట వాస్తవంగా ఆశాజనకమైన సూచన. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం నుండి లభించే ఈ అవకాశాన్ని వినియోగించుకొని మద్యనిషేధాన్ని అమలు పరచుటకు ముందుకు రావలెను. శాసనాల ద్వారా వివిధ సాంఘిక దురాచారాల నిర్మూలింప వచ్చును. ఐతే ప్రభుత్వానికి ఈ దురాచారాల నిర్మూలనలో ప్రజలు ముఖ్యంగా సాంఘిక సంస్థల సహాయ సహకారాలు అవసరం. శాసనాతిక్రమణ చేసిన వారిని ప్రభుత్వం కఠినముగా శిక్షించవలెను.

మన రాష్ట్రంలో ఆంధ్ర ప్రాంతమందు మద్యనిషేధం ఉండడం తెలంగాణాప్రాంతంలో లేకుండడంవల్ల మద్యానికి అలవాటుపడ్డ ఆప్రాంతపు జీవులకు తెలంగాణా ప్రాంతం ముఖ్యంగా రాజధానీ నగరం ఎడారిలో ఒయాసిస్‌లా దాహార్తి పళమనాన్ని కల్గిస్తున్నది. ఇందువల్ల సమర్థవంతంగా ఈ రాష్ట్రంలో మద్యనిషేధం అమలు జరుగడం లేదు.

రాష్ట్రప్రభుత్వం తెలంగాణా ప్రాంతానికిగూడా మద్యనిషేధాన్ని విస్తరించుటకుగల అవకాశాలను పరిశీలించి పూర్తి రాష్ట్రంలోమద్యనిషేధం విజయవంతంగాఅమలుజరుగుటకై తగు చర్యలు తీసుకొనుట అవసరము.

సిక్కింలో బ్రిడ్జికూలి 40 మంది మృతి

టోంగ్ లోయలో జరిగిన దుర్ఘటన

గాంగ్‌టాక్ (సిక్కిం), సెప్టెం 4

టీస్టానదిపై నిర్మింపబడుతున్న డైవర్షన్ బ్రిడ్జి కూలిపోవడంవల్ల ఇద్దరు భారతీయ సైనిక అధికార్లతోసహా కనీసం నలుబది మందైనా మరణించి ఉంటారని విశ్వసింప బడుతున్నది. నిర్మాణములోగల ఈ బ్రిడ్జికూలడమువల్ల 90 మీటర్ల లోతు లోయలోనికి పనిచేసేవారు పడిపోయారు. ఇక్కడికి వాయవ్య దిశగా 80 కిలోమీటర్ల దూరములోగల టోంగ్ లోయలో ఈ ప్రమాదము సంభవిల్లినది. ఇక్కడ రోడ్డు నిర్మాణములో ఖాంపా కాందిశీకులు పని చేస్తున్నారు పడిపోయినవారిలో బ్రతికి ఉన్న వారిని రక్షించడానికి వైద్యసహాయాన్ని ఇవ్వడానికి సహాయక బృందము వైద్యులతోసహా వెళ్ళింది. ప్రమాద కారణము ఇంకా తెలియరాలేదు.

పరుగెత్తే కాంతిని ఫొటోతీయగల కెమేరా

లాస్ ఏంజలెస్, సెప్టెం 4

సెకండుకు 1,86,000 మైళ్ళ వేగముతో పయనించే ఒక కాంతికిరణాన్ని స్పేస్ టెక్నాలజీ లేబొరేటరీస్ (ఎస్. టి. ఎల్.) శాస్త్రవేత్తలు దానిమార్గం ఆవి ఫొటో తీశారు. ఇమేజ్ కన్వర్టర్ కెమేరాతో ఈ ప్రయోగం చేయబడినది.

ప్రపంచంలో కెల్లా అతివేగంగా ఫొటోతీసేసాధనముగాసాంకేతిక నిపుణులచే పరిగణించబడిన ఈ కెమేరా ఇమేజ్ స్వీపింగు విధానం ద్వారా కాంతికిరణ గమనపు చిత్రాలు తీసింది.

ఈ ప్రయోగ విజయాన్ని సదరన్ కాలిఫోర్నియా యూనివర్సిటీలో ఈ నెలలో ప్రకటించి, ప్రదర్శించారు.

దీన్ని ఇంకాఅభివృద్ధిపరచినట్లయితే ఆధునిక కాంతివేగపు కొలతలకు ఉపయోగించ వచ్చునని ఎస్. టి. ఎల్. ప్రొడక్షన్ డివిజన్ అసిస్టెంటు డైరెక్టరు డేవిడ్ జి. ప్లాడ్లియన్ చెప్పాడు. ఆయన లేబొరేటరీలోనే ఈ కెమేరా తయారు చేయబడింది.

"భవిష్యత్తులో భూమిమీద, అంతరిక్షంలోనూ దూరాలు కొలవటానికి ఈ సాధనము ఉపయోగ పడుతుందనీ, కాంతివేగాన్ని కొలవటానికి ఇదొక కొత్త సాధనముగా ఉపయోగ పడుతుందని కూడా ఆశిస్తున్నాము" అన్నారాయన.

ఈకెమేరాతో "కాంతియానాన్ని" ఫొటో తీయగలగటం ద్వారా యిది ఖగోళ పదార్థ విజ్ఞానశాస్త్రం, ఎటామిక్ స్పెక్ట్రోస్కోప్, ఆర్క్ డిస్చార్జెస్, కంబస్టన్, హైస్పెంపరేచర్ ఫిజిక్సు, జెట్ వెలాసిటీ, అండ్ స్టెబిలిటీ, ప్రైమ్ రిసాల్యుడు స్పెక్ట్రోస్కోప్. వేవ్ ప్రాపగేషన్, వెలాసిటీ, షాక్‌వేవ్స్, ప్రొపల్షన్ వంటి శాస్త్ర ఇంజనీరింగు రంగాలలో తోడ్పడవచ్చునని ఆయన ఊహిస్తున్నారు.

ఈ ఫొటోలలో కాంతి జ్వాలలకు దూరదూరముగా వరుసగా అమర్చిన దర్పణాలద్వారా ఇమేజి కన్వర్టరులోకి కాంతి జ్వాలను పరావృత్తం చేస్తున్నట్లుగా కనపడుతున్నది. ఈ "స్క్వీప్" ప్రతిబింబాన్ని కిందనుంచి పైకి ఫొటో తీయటానికి వీలుగా అమర్చిన కెమేరా దర్పణాలలో పరావృత్తం చెంది కటకానికి చేరే కాంతిని రికార్డుచేసింది.

మొదటి దర్పణం గుండా వచ్చే కాంతి (స్వల్పమగు దూరం) కెమేరా "స్క్వీప్" ప్రారంభంలో ఫిలిముకి ఎగువభాగాన రికార్డవుతుంది. తర్వాతి దర్పణాల మీది కాంతికిరణాలు ఫిలిం మీద సమానాంతర రేఖలను ముద్రిస్తవి. కెమేరాను, కాంతిని ఒకేసారి ట్రిగ్ చేస్తారు.

ఎస్. టి. ఎల్. ఇమేజి కన్వర్టరులోని కెమేరా తీసే కటక ప్రతిబింబం (ఆప్టికల్ ఇమేజి) హైస్పీడు ప్రసారాల నిమిత్తంఎ) లెక్ట్రానిక్ ఇమేజిగా) పరిమార్పు చేయబడుతుంది. అంతేకాకుండా ప్రతిబింబం 50 రెట్లు పెద్దది చేయబడుతుంది. తర్వాత ఈ ఎలెక్ట్రానిక్ ఇమేజి ఫిలింమీద రికార్డు చేసే నిమిత్తం ఆప్టికల్ ఇమేజిగా మార్చబడుతుంది.

సైకిల్‌కు మోటార్ డీకొని బాలుని మృతి

రాజ్‌కోట్, సెప్టెంబర్ 4

ఇక్కడికి రెండుమైళ్ళ దూరంలో రాజ్‌కోట్-జామ్‌నగర్ రోడ్డుపై ఒక పిల్లవాడు మరొకతను సైకిలుపై వెళ్లుతుండగా మోటార్ బండి డీకొని 14 సంవత్సరాల బాలుడు మరణించాడు రెండవ అతనికి స్వల్పగాయాలు తగిలాయి. ఈ సంఘటన 2వ తేదీ సాయంత్రం జరిగినది.

హుజూర్ నగర్ సమితి సాధించిన ప్రగతి

నల్గొండ, సెప్టెంబర్ 4

హుజూర్‌నగర్ పంచాయత్‌సమితి సర్వసభ్య సమావేశం సమితి అధ్యక్షులు శ్రీ ఆర్. ఎమ్. వి. అప్పారావు అధ్యక్షతన యీమధ్యజరిగింది. ఈ సమావేశంలో 1961 జూలైవరకు సమితి సాధించిన ప్రగతి సమీక్షించబడింది.

వ్యవసాయానికి అమిత ప్రాధాన్యం యివ్వబడిందని సమితి అధ్యక్షులు ఈ సందర్భమున వెల్లడించారు. 1960-61 లో 2285 మణుగుల మేలు రకపువిత్తనాలు, 7765 మణుగుల ఎరువు, 32 మేలురకపు వ్యవసాయపు పనిముట్లు రైతులకు పంపిణీ చేయుట జరిగింది. పంట తెగుళ్ళ నరికట్టుటకు వివిధపంచాయతులకు 40 స్ప్రేయర్లుకూడ యివ్వబడినవి.

వెల్మూరు గ్రామస్థులు ప్రభుత్వ సహాయమేమీ లేకుండ రు. 10,000 ఖర్చుతో ఒక కాలువను నిర్మించారని, దానివల్ల 251 ఎకరాలు అదనముగా సాగులోనికి తేబడిందని సమితి అధ్యక్షులు చెప్పారు.

మట్టంపల్లిలో ఒక అంబర్ చరఖా శిక్షణా కేంద్రాన్ని యేర్పాటు చేసి 55 గురు స్త్రీలకు శిక్షణ యివ్వబడుచున్నది. పరిశ్రమల అభివృద్ధికయి రు. 16,528 కేటాయించబడినవి. మునగాలలో దుస్తులు తయారుచేయు కేంద్రం ఒకటి యేర్పాటుచేయబడింది. దీనికయి రు. 6,000 ఖర్చు అయినదని శ్రీ అప్పారావు తెలిపారు. రు. 14 వేల ఖర్చుతో హుజూర్ నగర్‌లో చర్మ పరిశ్రమాగారాన్ని యేర్పాటు చేయుటకు, రు. 4,100 వ్యయంతో నవారునేత కేంద్రం నేర్పాటు చేయుటకు స్థాయీ సంఘ మంగీకరించిందని, నవారు కేంద్రంలో 800 మంది స్త్రీలకు శిక్షణ యివ్వబడుతుందని ఆయన అన్నారు. మహిళామండలులు కూడ నిర్వహింపబడినవి. మట్టంపల్లిలో కుట్టు కేంద్రము నారంభించుటేకాక రు. 1000 కుట్టు పరికరాలను కొనుటకయి మంజూరు చేయుట జరిగిందని ఆయన తెలిపారు.

ఫతేపూర్, అప్పనిపేట, లక్కవరం, తడ్వాయి, పుంగోడులలో పాఠశాల భవనాలను నిర్మించుటకు సమితి రు. 9,500 మంజూరు చేసింది. ఈ సంవత్సరం 16 కొత్త బావులను త్రవ్వించుటకు కూడ ఉద్దేశముంది.

అల్వాలలో బాలల ఉత్సవం

జిల్లా పరిషత్తు అధ్యక్షుని విజ్ఞప్తి

హైద్రాబాదు, సెప్టెం 4

నవకళా కేంద్రంచే అల్వాలలో స్థాపించబడిన చిల్డ్రన్స్ లిటిల్ థియేటర్ అనే సంస్థ ఆధ్వర్యంలో ఆగస్టు 29 వ తేదీన హైద్రాబాదు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు డా॥ ఎం. ఎన్. లక్ష్మీనర్సయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. పండిత నెహ్రూ జన్మదిన సందర్భముగా 1961 నవంబరు 2 వ వారంలో యీ సంస్థ ఆధ్వర్యములో జరిగే బాలల ఉత్సవ కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందజేయవలసిందిగా స్థానిక విద్యా సంస్థలవారికి డా॥ లక్ష్మీనర్సయ్య తన అధ్యక్షోపన్యాసంలో విజ్ఞప్తిచేశారు. క్రిందటే డీసంస్థఆధ్వర్యాన జరిగిన బాలల ఉత్సవాల సందర్భములో సహాయపడిన వివిధ వ్యక్తులకు, సంస్థలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బాలల ఉత్సవాల కమిటీలో పోషకులుగా ఉండటానికి కొందరు శాఖాధిపతులను, సంస్థ కార్యనిర్వాహకవర్గం విజ్ఞప్తిచేసింది, సంస్థ సర్వసభ్యసమావేశములో డా॥ లక్ష్మీనర్సయ్యతోపాటు మరో ఏడుగురు ఉపాధ్యక్షులుగానూ, శ్రీయుతులు మనోహర్ ప్రసాద్, బక్షీ శ్రీరాం గారలు కార్యదర్శులుగాను ఎన్నికయినారు. ఇద్దరు వ్యవస్థాపక కార్యదర్శులు, 5 గురు కార్యక్రమ కార్యదర్శులు, మరో ఇద్దరు ప్రచార కార్యదర్శులుకూడా ఎన్నుకోబడ్డారు. సమావేశారంభంలో న్యాయవాది శ్రీ ఎం. ఎస్. పద్మారావు సభ్యులకు స్వాగతం చెప్పారు.

మెదక్ డి.సి.సి. కార్యనిర్వాహక వర్గ సమావేశం

హైద్రాబాద్, సెప్టెం 4

మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహకవర్గము సెప్టెంబర్ 6న సాయంత్రం 5 గంటలకు గాంధీభవనం (హైద్రాబాద్‌లో) లో సమావేశమై మెదక్ జిల్లా కాంగ్రెస్ టికెట్లకయి వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తుందని డి. సి. సి. ప్రెసిడెంట్ శ్రీ లక్ష్మారెడ్డి ప్రకటించారు.

చంచల్‌గూడాలో ముస్లింవక్ఫ్‌బోర్డువార్డు కమిటీ

రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రిణిచే ప్రారంభోత్సవం

హైద్రాబాదు, సెప్టెంబర్ 4

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిణి శ్రీమతి మాసూమా బేగం నిన్న సాయంత్రం చంచల్‌గూడాలో ముస్లిం వక్ఫ్‌బోర్డు వార్డు కమిటీకి ప్రారంభోత్సవం చేశారు.

కమిటీ అధ్యక్షులు మొహిద్దీన్ అహ్మద్ సాంఘిక సంక్షేమ మంత్రిణికి స్వాగతం చెప్పారు. ప్రొఫెసర్ సయ్యద్ ఆలం ఖుండ్మీరీ మంత్రిణి శ్రీమతి మాసూమా చేసిన కృషినిపేర్కొని ఆమెను ప్రశంసించారు. రాష్ట్ర సంక్షేమ శాఖామంత్రిణి చేసిన ప్రసంగంలో ముస్లింల సాంఘిక, విద్య ఆర్థికాభ్యున్నతిని సాధించుటకు చేయు కృషిలో యీ వార్డు కమిటీల నిర్మాణము తొలిదశకు చెందిన కార్యక్రమమిని అన్నారు. ఈ వార్డు కమిటీలు గమనార్హమైన కృషి చేయుటకయి ప్రయత్నించగలవన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు.

ముస్లిం వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు అబ్దుల్ రహీం, డా॥ సయ్యద్ అబ్దుల్ లతీఫ్, డా॥ వలీవుద్దీన్. అహ్మద్ అలీ ఖాన్, యం. యల్. ఏ. షహబుద్దీన్ అహ్మదు ఖాన్, యం. ఎల్. ఎ. డా॥ సయ్యద్ అక్తార్ అహ్మద్, మౌలానా ఖుతుబుద్దీన్ హుస్సేనీ, డా॥ సయ్యద్ మెహదీఅలీ ప్రభృతులు కార్యక్రమానికి హాజరైనవారిలో కలరు. ——

'సాహిత్యవిశారద' శ్రీ శర్మగారి షష్టిపూర్తి

హైద్రాబాదు, సెప్టెంబర్ 4

పూర్వపు హైద్రాబాదు రాష్ట్రములోని పాల్వంచ సంస్థానములో, కుకునూరునందు శ్రీ దేశోద్ధారక ఆంధ్రభాషా నిలయమును స్థాపించి 30 సంవత్సరములనుండి గ్రంథాలయోద్యమంలో కృషిచేస్తూ 17 ఏండ్లు విద్యాశాఖాధికారిగనుండి వెనుకబడియున్న ప్రాంతంలో విద్యాభివృద్ధి గావించుచు, ఆంధ్రవాఙ్మయ సేవాసమితినెలకొల్పి కిన్నెర మున్నగు సాహిత్యసంపుటములను ఖండ కావ్యములను ప్రచురించి సారస్వత సేవకు మార్గదర్శకులయినట్టియు ఆంధ్ర భారతీ తీర్థ పత్రికనున సాహిత్య సమ్రాట్టులు శ్రీ జయపురం మహారాజావారిచే సాహిత్య విశారద బిరుదమును బడసి, దేశములోనిఅనేక విద్యావేత్తలు, పండితులు, కవులు, ఉన్నతోద్యోగుల ప్రశంసలనుపొంది, జాగీరు విలీనీకరణమైనపిమ్మటఅక్కడప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులై పిమ్మట ఉపకారవేతనములోవిరమించి ప్రస్తుతము గన్నవరం తాలూకా జాఫులబేంద్రునిగూడెంలో స్థిరనివాసమేర్పరచుకొని అక్కడ కూడ శ్రీ విశ్వేశ్వర గ్రంథాలయమును స్థాపించి భాషా సేవకు తమ జీవితమును ధారపోయుచున్న శ్రీ కొ. వెం. రా. ల. నా. శర్మగారి షష్టిపూర్తి, తమ మనుమలును, ఉస్మానియావిశ్వవిద్యాలయములో భూగర్భశాస్త్ర శాఖాధిపతులు నగు డాక్టర్ యస్. బాలకృష్ణగారింట యథారీతిని గతనెల 26 న జరుపబడినది. బంధువులు, మనుమలు, మునిమనుమలు మిత్రులు గల వారి సమావేశములో శ్రీ శర్మ దంపతులకు పూల హారములు వేసి సన్మాన పత్రమునునూటపదహార్లును, ఫౌంటెన్ పెన్‌ను, నూతన వస్త్రములను సమర్పించిరి. ఆంధ్ర ప్రదేశ్ శాసన పరిషత్ సభాధిపతులు ఆంధ్ర విశ్వమహాసభల డాక్టరు మాడపాటి హనుమంతరావు పంతులుగారు విచ్చేసి గ్రంథ బహూకృతిని జరిగించిరి. తెంగుళూరు నందలి భారత విజ్ఞాన శాస్త్ర పరిశోధక సంస్థ అధిపతులు డాక్టరు సూరి భగవంతంగారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ జూఆలజీ లెక్చరరులగు డా॥ జనార్దనరావుగారు శ్రీ శర్మగారు చిన్ననాటి నుండి చేసిన చేయుచున్న సేవల నుగ్గడించుచు ప్రసంగించిరి. ఆంధ్రవిశ్వవిద్యాలయ ప్రధానాచార్యులగు డా॥ మహాదేవన్ గారొక దివ్య సందేశమునువిరి శ్రీ శర్మదంపతుల తుదిపలుకులతోను, అల్పాహారములతోను షష్టిపూర్తి జయప్రదముగ ముగిసినదని తెల్పుట కెంతయు సంతసము. (ఒక విలేఖరి)

సిలోన్ మంత్రివర్గ నాయకుడు డిసిల్వా

ఈదబోయి గుండంనుండి బయటపడిన వైనం

కొలంబో, సెప్టెంబరు 4

సిలోన్ మంత్రివర్గ కాత్కాలిక అధిపతి సి.పి. డిసిల్వా నిన్న కొలంబోకు సమీపంలోగల లావియనా పర్వతంవద్ద సముద్రంలో ఈతగొట్టడానికి వెళ్ళి ప్రమాదంలో చిక్కుకొనగా రక్షింప బడినాడు. ఈతని వెంటగల ఇరిగేషన్ ఇంజనీరు ఎస్. ఆరియాదురై ప్రాణాలు కోల్పోయాడు. వీరు ఇద్దరూ ఈతకువెళ్ళగా తీవ్రమైన అలలు వచ్చి వీరిని సముద్రములోనికి తోసుకొని వెళ్ళాయి.

యు.పి. బిహార్ సరిహద్దు ఎల్లలనిర్ణయం

ఆరాష్ట్రాల ముఖ్య మంత్రుల ప్రతిపాదనలు తమకు తెలియవని కేంద్ర హోంమంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

బిహార్ ఉత్తర ప్రదేశ్‌ల సరిహద్దు నిర్ణయానికి మధ్యవర్తిని నియమించే విషయమై ప్రధాని నెహ్రూ ఎట్టి నిర్ణయాన్ని తీసుకోలేదని కేంద్ర హోం మంత్రి లాల్ బహాదుర్ శాస్త్రి నేడు లోకసభలో తెలిపారు.

ఉభయ రాష్ట్రాలముఖ్యమంత్రులు ప్రధాని నెహ్రూనుకలసి ఈ సమస్య పరిశీలనకై ఎవరైనా ఒకర్ని నియమించాలని కోరారని ఐతే వారు ప్రధాని నెహ్రూకు ఎట్టిప్రతిపాదనల చేసిందీ వాని వివరాలు తమకుతెలియవని శ్రీ శాస్త్రి అన్నారు. ఈ సందర్భంగా వేయబడిన ప్రశ్నలకు సమాధానమిస్తూ గత ముప్పది సంవత్సరాలుగా ఈ సమస్య కలుగుతున్నదితమకు తెలియదని ఐనప్పుడు మరో మూడు నెలలు ఓపికపట్టడంలో నష్టమేమీ లేదన్నారు.

గాజుదారాల బట్టలు

మాస్కో, సెప్టెంబరు 4

సోవియట్ దేశములో కొత్తగా ప్రారంభమయిన పరిశ్రమల్లో గాజుదారాన్ని ఉత్పత్తి చేసే పరిశ్రమ ఒకటి. అయినప్పటికీ అది అప్పుడే పరిశ్రమలకూ, ప్రజల నిత్యజీవితములో ఉపయోగపడే అనేక రకాల గాజుదారాలను ఉత్పత్తిచేస్తున్నది. ఈ గాజుదారం ఇప్పుడు అనేక విషయాలకు ఉపయోగింపబడుతున్నది. దీనితో బట్టలను తయారు చేయటానికి గూడా కృషి జరుగుతున్నది.

రష్యా యుద్ధాన్ని వాంఛించడం లేదు

మాస్కోలోని భారత మాజీ రాయబారి ప్రకటన

బొంబాయి, సెప్టెంబరు 4

సోవియట్ రష్యా యుద్ధాన్ని వాంఛించడం లేదని తానుగట్టిగా చెప్పగలనని ఈ మధ్యవరకు మాస్కోలో భారత రాయబారిగా ఉన్న శ్రీ కె.పి.యస్. మీనన్ తెలిపారు.

అణు యుద్ధ ప్రమాదాలు ఎంత శీఘ్రమైనవో దానివల్లకలిగే భీభత్సం విధ్వంసకాండ ఎట్టివో కృశ్చేవ్ మొదలుకొని సోవియట్ దేశంలోని సాధారణ పౌరునివరకు ఎరుగుదురని ఐతే రష్యా తిరిగి అణ్వస్త్రపరీక్షలు చేయబూనడం అగ్రరాజ్యాల కూటాల చర్యలు ప్రతి చర్యలవల్ల నేనని తాము భావిస్తున్నామని వీరన్నారు.

ఖమ్మం జిల్లాలోని అభివృద్ధిపనులు

100 సంవత్సరాల భూమి రెవిన్యూ కూడ సరిప

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందమును యోగ్యత సంపాదించుటకు నేడే సువర్ణసిద్ధి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన డాక్టర్ చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకుజీవించటానికిఇచ్ఛను, ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్, నాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్ హైదరాబాదు.

పొదుపు గ్రామంగా బొరంపేట

హైదరాబాద్, సెప్టెం 4

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమానికై గ్రామస్థులందరూ ముందంజ వేసినందున మేడ్చల్ తాలూకా బేరంపేట గ్రామం సెప్టెంబరు 1 న పొదుపు గ్రామంగా ప్రకటించ బడింది.

జిల్లా పరిషదధ్యక్షుడు డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య రూపాయి విలువగల జాతీయ పొదుపుపత్రాల అమ్మకం ఉద్యమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టరు శ్రీ కె. మహాదేవరావు అధ్యక్షత వహించారు. బేరంపేట మాధ్యమిక పాఠశాలలో 6 వ తరగతికి కూడా కలెక్టర్ ప్రారంభోత్సవం జరిపారు.

బేరంపేట, ఖుత్బుల్లాపురం సూరారం గ్రామస్థులకు రు. 600 విలువగల రూపాయ జాతీయ పొదుపు పత్రాలు బహుమతి పత్రాలు జిల్లా పరిషదధ్యక్షులు అందజేశారు.

"అల్లూరి సీతారామరాజు చరిత్ర"

ఆంధ్ర వీరుని అద్భుత జీవితము- సచిత్రము.

శ్రీ యర్రమల్లి నరసింహారావు గారు వ్రాసినది.

వెల: రూ. 2-75 న. పై. పోస్టేజి: రూ. 0-91 న. పై.

ప్రతులకు:-

సమాచార పౌర సంబంధములశాఖ, హైదరాబాదు.

విజ్ఞానకళాకేంద్ర నృత్య, సంగీత పాఠశాల (ఫీల్ ఖానా) నిర్వహణ నిధి నిమిత్తము

సరోజినీదేవి హాలులో

8-9-61 శుక్రవారము రాత్రి 9-30 గంటలకు

"శ్రీ కళానివేదికా" హైదరాబాదువారి ద్వితీయ సమర్పణ

రాగ-రాగిణి

(అపూర్వ సాంఘిక నాటక ప్రదర్శనము)

(ఆంగ్లమాతృక:- యూజినీ ఓనిల్ రచించిన "బియాండ్ ది హోరైజన్")

(తెనుగుసేత:- శ్రీ గొల్లపూడి మారుతిరావు)

ప్రవేశము:- Donors Rs. 25/-.

టిక్కెట్లు:- రు. 10/-. 5/-. 3/-. 2/-.

టిక్కెట్లు దొరుకు స్థలము:- 1. మైసూర్ కేఫ్, ప్లేషన్ రోడ్డు, హైదరాబాదు. 2. ఇంద్రభవన్, దీపక్ మహాల్ వద్ద, హైదరాబాదు. 3. నవరత్న స్టోర్స్, న్యూ తాజ్ మహాల్ హోటల్ వద్ద, కోఠి, హైదరాబాద్. 4. విజ్ఞాన కళాకేంద్రం, ఫీల్ ఖానా, C-8-526, హైదరాబాద్, (ఫోన్ నెం: 5587). 5. జయశ్రీ బుక్ షాపు, ప్లేషన్ ఎదురుగా, సికింద్రాబాద్. 6. కనకదుర్గా ట్రాన్స్‌పోర్టు కంపెనీ, పాన్ బజార్ (ఫోన్ నెం: 74081) సికింద్రాబాద్.

నిర్వహణ: విజ్ఞాన కళా కేంద్రం, హైదరాబాదు.

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

బుధవారం, సెప్టెంబరు 6

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్. 6-35 భక్తిరంజని: సుదర్శనాష్టకం, చూడ్డి కాము కుందమాల శ్లోకములు, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 డి. శేషగిరిరావు: వయొలిన్, 7-45 సంగీత శిక్షణ, (విజయవాడ నుండి రిలే) 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, రాగ్ దుర్గ 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 ఉన్నత పాఠశాలలకు(ఉర్దూ), 12-30 కార్మికులకు, (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళాసమాజం 1-30 నియాస్ అహ్మద్ ఖాన్: ఖయాల్ 1-45 వాద్యసంగీతం, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమము, (ఉర్దూ) 7-00 తె-వా, 7-15 వ్రిసంగము, (హిందీ), 7-30 శ్రోతలుకోరిన పాటలు. 8-00 యాత్రికులు, నాటిక, (మద్రాస్ నుండి రిలే), 8-30 రాగ రంజని: ఆనంద భైరవి, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి రిలే 9-50 సుగమ్ సంగీత్, 10-00 నియాస్ అహమద్ ఖాన్: ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె. 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె. 12-10 షేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్ 12.30 హైదరాబాద్ ఎ వలె. 2-00 డి. షేషగిరిరావు: వయొలిన్, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె. 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎవలె, 9-15 సంగీతనాటకగీతాలు కైవల్య సోపానము 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

చిత్రసమీక్ష:

పరలక్ష్మి వ్రతం

తెలుగు ప్రేక్షకులకు సంపూర్ణమైన వినోదాన్ని అందజేయగల బహుళార్థ సాధక చిత్రంగా విఠల్ ప్రొడక్షన్స్ వారి "పరలక్ష్మి వ్రతం" చక్కని బాక్సాఫీస్ హిట్ అని ఒక్కముక్కలో చెప్పుకో వచ్చు.

చిత్ర నిర్మాత, దర్శకుడు, కథా రచయిత శ్రీ బి. విఠలాచార్య విసుగుదల చూపించకుండా వేగవంతమైన సంవిధానాన్ని సంఘటిత పరచడంలో నేర్పరి. ఆ నేర్పరితనం చిత్రం పొడవునా ప్రతి ఫ్రేంలోనూ కనిపిస్తుంది. చిత్రంలో ఇవ్వబడిన నేపథ్య సంగీతం, సి. చంద్రు ఫొటోగ్రఫీ ట్రిక్కులు బహుజనరంజకంగా ఉన్నాయి. మీనాకుమారి, స్వర్ణలతల నృత్యాలు; స్వర్గలోకపు సెట్టింగు; బాలకృష్ణ, అల్లు రామలింగయ్యల హాస్యం చిత్రానికి కనకవర్షం కురిపించేతీరులో ఉన్నాయి. సంగీతం మాత్రం అనేక హిందీ జాణీల్లో నడిచింది. చిత్రంలో సగభాగంజానపదరీతికి తార్కాణగానిలిచిమాంత్రిక మాయలు, కుతంత్రాలు, ప్రేమలు, స్టంటు దృశ్యాలతో జనాకర్షకంగా ఉంది. పరిమళ అనే స్వర్గకన్య భర్తను వలచి స్వర్గానికి కొంపోయి విడిచిపెట్టని పరిస్థితులలో భర్తను తిరిగి పొందేందుకు కృష్ణా నాయిక (కృష్ణకుమారి) వరలక్ష్మివ్రత ప్రభావాన్ని తెలుసుకొని ఆ వ్రతంచేసి అభీష్టాన్ని ఈడేర్చుకున్న ఫలితాంశం ఆధారంగా చిత్రానికి పేరు పెట్టారు. ప్రధాన పాత్రధారులు కాంతారావు (కథానాయకుడు), నటనాల (మాంత్రికుడు, కృష్ణకుమారి కథోచితంగా నటించారు.

రాజసింహాసనానికై జరిగేకుట్రలు విశ్వాస పాత్రతలు, శౌర్యప్రదర్శనలు, నాయికా నాయకుల ప్రేమలు విప్రలంభాలు, మాంత్రిక మాయలు, చిత్ర చిత్ర సన్నివేశాల రసపట్టులు ఉండే జానపద శైలిక పౌరాణిక వాతావరణాన్ని కల్పించి శ్రీ జి. కృష్ణమూర్తి సంభాషణలు కూర్చిన యీ చిత్రం సకల వినోద ప్రదాయి, పూర్ణాపిక్చర్స్ ద్వారా విడుదలైన యీ చిత్రం చిత్రా (సికింద్రాబాద్), దీపక్ (హైదరాబాద్) లలో ప్రదర్శింపబడు తున్నది.

చేతితో చెక్కిన భారతీయ వజ్రాలు

లండన్‌లో ప్రదర్శించే ఏర్పాటు

లండన్, సెప్టెంబర్ 4

లండన్‌లో అక్టోబర్ 26 నుంచి డిసెంబరు 2 వరకూ జరిగే ఆధునిక నగల అంతర్జాతీయ ప్రదర్శనలో నగలను ప్రదర్శించనున్న 29 దేశాలలో భారతదేశం ఒకటి. భారత దేశములోని ప్రాచీనశాలపు నగలను సేకరించి ప్రదర్శించడం అంత సులభం కాదు కనుక దుద్దులూ, నెక్లేస్ గొలుసులవంటి వాటిలో పొదిగిన చేతితో చెక్కినవజ్రాలను ఆ ప్రదర్శనలో చూపించే ఏర్పాటు చేశారు.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం. 6-35 భక్తిరంజని: (హైదరాబాద్ నుండిరిలే) 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె-వా. 7-15 హైదరాబాద్ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం.వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 లలిత సంగీతం, 11-40 ఉన్నత పాఠశాలలకు, (హైదరాబాద్ నుండి రిలే), 12-10 వయొలిన్ నిలయ విద్యాంసుడు, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం, (హైదరాబాద్ నుండి రిలే) 1-30 రేడియో సంగీత గోష్ఠి, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వార్తాచిత్రాల సమీక్ష జి. జాన్, 7-45 లలిత సంగీతం: జి. సరోజిని, 8-00 నాటిక (మద్రాస్ నుండి రిలే), 8-30 ఆకాశవాణి వాద్య బృందము, 8-45 సన్నిహితసంగీతసంప్రదాయాలు సమర్పణ: ఎస్. కృష్ణస్వామి, 9-00 అం-వా, 9-15 లలిత సంగీతం: జి. సరోజిని 9-30 ఢిల్లీనుండి రిలే, 9-50 ఆకెళ్ళ ప్రభాకర మూర్తి, 10-30 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

—...

నిజామాబాదులో ఆర్.టి.సి. సిబ్బంది కోర్కెల దినం

హైదరాబాద్, సెప్టెం 4

గత నెల 31న ఆర్.టి.సి. సిబ్బంది నిజామాబాదులో డిమాండ్సుడే జరిపినట్లు ఇక్కడికి వార్త చేరింది. నిజామాబాదులోని ఆర్.టి.సి. సిబ్బంది నిరసన బార్డులను ధరించి ఊరేగింపు జరిపారు. తర్వాత జరిగిన బహిరంగ సభలో సయ్యద్ యాకుబ్ ప్రసంగించారు.

గగన విహారంలో స్త్రీలేర్పరచుకొన్న నూతనస్థానం

న్యూయార్కు, సెప్టెంబర్ 4

అమెరికా సంయుక్త రాష్ట్రాలు తిరిగి తమ వాయువేగంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించింది. టి-38 జెట్ శిక్షణ యంత్రాన్ని అమెరికా వాయు విహార ప్రవీణ జేక్ లైన్ కొచ్రన్ 9.9 మైళ్ళ దూరం ఎడ్వర్డ్సు (కాలిఫోర్నియాలోనిది) నుండి గంటకు 842.6 మైళ్ళవేగంతో పయనించింది. 1958లో ప్రప్రథమంగా ఒక స్త్రీ గంటకు 674 మైళ్ళవేగంతో వెళ్ళింది ఆమె జేక్ లైన్ కొచ్రన్. రెండేళ్ళ తరువాత ఫ్రాన్సుదేశానికిచెందిన కుముందు అధ్యక్షుడుగానున్న యతని కోడలు జేక్ లైన్ అరియల్ ఫ్రెంచి మిస్టియర్ జెట్‌లో 26 మైళ్ళదూరం గంటకు 715మైళ్ళ వేగంతో వెళ్ళింది.

(నెఫెన్)

జిల్లాశాఖల నిర్మాణానికై ప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యదర్శి పర్యటన

హైదరాబాదు, సెప్టెం 4

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యదర్శి దిగువ కార్యక్రమం ప్రకారము సంచారముచేసి ఆయా జిల్లా శాఖల నిర్మాణమునకు ఏర్పాటు చేయునట్లు నిర్ణయింపబడినది. కనుక సంఘ సభ్యులు, గ్రంథాలయాభిమానులు తమతమ జిల్లాసమావేశములలో పాల్గొనుటద్వారా ఈకృషికి తోడ్పడి గ్రంథాలయోద్యమ విజయానికి దోహదముచేయుదురని విశ్వసించుచున్నానని సంఘకార్యదర్శి ఒక ప్రకటన చేశారు. ఆయన యీక్రింది తావులలో ఆయా తేదీలందు పర్యటన చేస్తారు. యింతవరకు నల్లగొండ హైదరాబాదు జిల్లాలలో పర్యటన చేశారు.

5వ తేదీ ఉదయం 8 గంటలకు గుంటూరు అరండల్ పేటలోని 7వ లైను, 1వ అడ్డరోడ్డులోనున్న "గుంటూరు న్యూస్" పత్రిక కార్యాలయములో గుంటూరుజిల్లా సమావేశము, 6వ తేదీ ఉదయం 8 గంటలకు నెల్లూరులోని వర్ధమాన సమాజములో నెల్లూరుజిల్లా సమావేశము 7వ తేదీ ఉదయం 8 గంటలకు తిరుపతిలోని గాంధీతత్వ ప్రచార కేంద్రంలో చిత్తూరుజిల్లా సమావేశము.

—

మెసర్స్ కల్వ సూర్యనారాయ

ఉస్మాన్‌గంజు కమిషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్, సెప్టెం 4

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్కులు బియ్యం	58-00 59-75
గుజ్జులు ,,	59-00 60-00
నెం॥ 19 నెంబర్లు	57-62 58-00
దొడ్డు బియ్యం	55-69 59-00
గర్కలు	52-00 53-00
వానకరాంలు	59-00 60-00
బంగారుతీగెలు	66-00 66-50
గొట్టెబియ్యం	52-00 53-00
24 నెంబర్లు	65-00 66-00
ఎస్.కె.కె. బియ్యం	65-00 66-00
కొత్తసాంబర్లు	68-00 73-00
పాతసాంబర్లు	66-00 68-00
కుసుమబియ్యం	60-00 62-50
పచ్చజొన్నలు	28-00 30-00
చట్టిజొన్నలు	28-00 32-50
తెల్లజొన్నలు	33-00 36-00
పసుపు	115-00 120-00
కందులు పెద్దవి	40-00 43-00
కందులు చిన్నవి	35-00 36-00
మినుములు	44-00 46-00
సెనగలు	43-00 47-05
పెసలు	34-00 37-70
వులవలు	32-00 33-00
బెల్లం	28-00 35-00
మిరపకాయలు	80-00 130-00
చింతపండు	60-00 95-00
పుల్లిగడ్డ	28-00 35-00
యెల్లిగడ్డ	74-00 85-00
తెల్ల నువ్వులు	91-00 103-00
ఆముదాలు	64-00 67-00
దనియాలు	85-00 95-00
కుసుమలు	44-00 45-00
యిలాతిపల్కు పెద్దది	43-00 46-00
యిలాతికాయసం॥18	115-00 117-50
బన్సి గోధుమలు	53-00 53-00
శర్బతి గోధుమలు	50-00 52-00
పత్తిగింజలు	49-00 50-00
కందిపప్పు పెద్దది	84-00 87-00
కందిపప్పు చిన్నది	57-00 59-00
సెనగపప్పు	50-00 53-00
మినుపపప్పు	54-00 55-00
పెసరపప్పు	67-00 70-00
పల్కునూనె 10 కిలో	52-00 53-25
కల్నిపిండి	20-75 20-87
అనుములు	32-00 38-00

ఈప్రకారము యీరోజు అయిన ధరలువ్రాయించినాము. గిట్టినవరకులు పంపవచ్చును తెప్పించుకోచ్చును

రాష్ట్రప్రణాళిక సలహాసంఘ సమావేశం

హైదరాబాద్, సెప్టెం 4

ప్రణాళికకు సంబంధించిన రాష్ట్ర సలహాసంఘ సమావేశము యీనెల 2వ తేదీ సాయంత్రము ప్రభుత్వ సచివాలయములోని కమిటీ హాలులో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అధ్యక్షతన జరిగింది. రెండవ పంచవర్ష ప్రణాళికకు సంబంధించిన 1961-62లో సాధించిన విజయాలు సమావేశములో సమీక్షించబడినవి.

రాష్ట్రప్రణాళికలమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి, విద్యామంత్రి శ్రీఎస్. బి. పి. పట్టాభిరామారావు, ఆరోగ్య సాంఘిక సంక్షేమ మునిసిపల్ శాఖల మంత్రులు శ్రీ పి వి. జి. రాజు, శ్రీమతి మసూమా బేగం, శ్రీ మందుముల నరసింగరావు ప్రభృతులు సమావేశానికి హాజరైన ప్రముఖులలో కలరు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యచేసిన ప్రసంగములో రాష్ట్రమందు గత రెండేండ్లలో జరిగిన కృషినిప్రభుత్వం యీ సందర్భములో కేటాయించిన మొత్తాలను తీసుకొన్న చర్యలను వివరించారు. సమావేశములో జరిగిన చర్చలందు పాల్గొన్న సభ్యులు యీ రాష్ట్రము పారిశ్రామికముగా వెనుకబడి ఉన్నదన్న అంశాన్ని ప్రభుత్వానికి గుర్తుచేస్తూ యీ విషయములో కృషి జరగాలని సూచించారు.

అనంతరం శ్రీయుతులు వి. రామకృష్ణ, శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య చేసిన ఉపన్యాసాలలో రాష్ట్ర ప్రభుత్వము దూరదృష్టితో తృతీయప్రణాళిక పథకాలను రూపొందించినందుకు తమ సంతృప్తిని ప్రకటించారు.

...—

ముఖ్యమంత్రి వద్దకు 3 గురు ఎం.ఎల్.సి.ల రాయబారం

ప్రారంభ వేతనంలో డి.ఏ. ను కలుపుటకు ముందు అన్ని విషయాలు పరిశీలించాలని సూచన

హైదరాబాదు, సెప్టెం 4

ఉపాధ్యాయ నియోజక వర్గానికి చెందిన ముగ్గురు ఎం.ఎల్.సి. లు శ్రీయుతులు వి.పి. రాఘవాచారి, కె.వి. నారాయణరెడ్డి, డి.వి. సుబ్బశాస్త్రి గత శనివారం ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యను కలిసి ప్రాథమిక వేతనములో డి.ఏ. ను కలుపు విషయమై తమ అభిప్రాయాలను తెలిపారు.

1958 లో వేతనాలను మార్చినపుడు పెక్కు అవకతవకలు జరుగుటను గుర్తుంచుకొని ప్రస్తుత విషయములో ప్రభుత్వం త్వరపడి నిర్ణయం చేయకుండా సంపూర్ణంగా పరిశీలించిన తరువాతనే చేయాలని వారుకోరారు. ప్రాథమిక వేతనములో డి.ఏ.ను కలిపి తుది ఉత్తర్వులు జారీచేయుటకు పూర్వం వివిధ ఉద్యోగ సంఘాల అభిప్రాయాలను తెలుసుకోవాలని కూడ చెప్పారు. ఈసమస్యను జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ చర్చించుట యెన్నోవిధాల మంచిదని ఎం.ఎల్.సి.లు అభిప్రాయ పడినారు.

ప్రస్తుతమున్న డి.ఏ. సంతనూ ప్రాథమిక వేతనం లో కలుపాలనీ, ప్రస్తుతమున్న డి.ఏ. అనగా వేతన నిర్ణాయక సంఘం సూచించిన డి.ఏ. అనీ, ఆవిధంగా కలిపినా మద్రాస్, మైసూర్ స్కేళ్ళతో ఆంధ్రప్రదేశ్ స్కేళ్ళు సమానముకావని ఉదాహరణ పూర్వకముగా ముఖ్యమంత్రికి వివరించుట జరిగింది, డి.ఏ.ను పూర్తిగా ప్రారంభ వేతనంలో కలుపుటేకాక 150 లోపు వేతనమున్నవారికి 10, పైబడి ఉన్నవారికి రు. 20 లు డి.ఏ. పెంచాలని పెరుగుచున్న ధరలవలన ఈ పెంపు అవసరమని, నూతన ఉత్తర్వులు ప్రభుత్వ, ఎయిడెడ్ తదితర ఉపాధ్యాయులందరికీ వర్తింపజేయాలని ఎం.ఎల్.సి. లు కోరారు.

ప్రారంభ వేతనములో డి.ఏ. ను కలుపు విషయమై రాష్ట్ర ప్రభుత్వం పక్షంరోజులలో తుది నిర్ణయం చేయనున్నట్లు ముఖ్యమంత్రి లెజిస్లేటర్‌లకు తెలిపారు. వారు చేసిన సూచనలను కూడ సానుభూతితో పరిశీలిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

...—

"ఆర్మూర్ బేసిక్ ట్రైనింగు పాఠశాల విద్యార్థుల నూతన మంత్రిమండలి"

ఆర్మూర్, సెప్టెంబర్ 4

ఆర్మూర్ బేసిక్ ట్రైనింగ్ సెక్షన్ విద్యార్థులు గత నెల 31న జరుపుకొన్న మంత్రిమండలి ఎన్నికలలో శ్రీ కె. వెంకటరాజము ప్రధాన మంత్రిగాని ఎన్నికైనారు. ప్రధాన మంత్రి ఈ క్రిందివారిని ఆయాపదవులకు నియమించిరి: ఆహారశాఖమంత్రి ఎం. శంకర్, ఉపఆహారమంత్రి టి. రాంకిష్టమ్, సాంకేతికమంత్రి ఎం. గంగారాము. అంతరంగికమంత్రి డి. నరసయ్య, ఉప అంతరంగికమంత్రి బి. నారాయణ, ఆరోగ్యశాఖమంత్రి కె. జాన్, ఉప ప్రధానమంత్రి బి. గంగాగౌడు. పరిశ్రమలమంత్రి నారాయణచారి.

ఈ ఎన్నికలు శ్రీ అనంతరావు (లెక్చరర్) అధ్యక్షతన జరిగినవి.

సాయంకళాశాల సంస్కృత విద్యార్థుల స్నాతకోత్సవం

వ్యవసాయ మంత్రిచే సర్టిఫికెట్ల బహూకరణ

హైదరాబాద్, సెప్టెం 4

సాయంకళాశాలలోని ప్రాచ్య భాషల విద్యార్థి సంఘమునకు చెందిన సంస్కృత విద్యార్థుల స్నాతకోత్సవం పీడ్కోలుసభ ఈనెల2వ తేదీ సాయంత్రము సుల్తాన్‌బజార్ ప్రభుత్వోన్నత పాఠశాలలో రాష్ట్రవ్యవసాయశాఖా మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగాయి: పరీక్షలయందు ఉత్తీర్ణులయిన విద్యార్థులకు మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి సర్టిఫికెట్లు బహూకరించారు. ఆయన చేసిన ప్రసంగంలో సంస్థ పాలకవర్గసభ్యులు విద్యార్థులు తెలుగు హిందీ ఉర్దూ భాషలు నభ్యసించుటకు సౌకర్యాలను కల్పిస్తున్నందుకు వారిని అభినందించారు. ఈ విద్యాసంస్థకు తగినంత సహాయము లభించుటకు ప్రభుత్వం శ్రద్ధ తీసుకోగలదని వ్యవసాయ మంత్రి చెప్పారు. తర్వాత హైదరాబాద్ మేయర్ శ్రీ రామమూర్తి నాయుడు చేసిన ఉపన్యాసములో భాషా కోవిదులయిన పండితులు తాము ఉపయోగించే భాషను సరళశైలిలో ఉండునట్లు చూడాలని దానివలన పామరులు భాషనవగతం చేసుకోగలరని అన్నారు.

—

వచ్చే ఎన్నికలలో స్వతంత్రపార్టీపోటీ

100 లోకసభ స్థానాలకు, 500 అసెంబ్లీ స్థానాలకు

వారణాసి, సెప్టెం 4

వచ్చే ఎన్నికలలో వివిధరాష్ట్రాల్లో శాసనసభల యొక్క 500 స్థానాలకు, పార్లమెంటు యొక్క నూరు స్థానాలకు స్వతంత్రపార్టీ పోటీచేయగలదు.

స్వతంత్రపార్టీ నాయకుడు కె.ఎం. మున్షీ పత్రికా ప్రతినిధులకు ఈసంగతి విశదంచేశారు. తమపార్టీకి ప్రాబల్యం గల ప్రదేశాలనుండే తాము అభ్యర్థులనిలుపగలమని వీరన్నారు. బిహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, గుజరాత్, ఆంధ్ర, తమిళనాడు, హిమాచల ప్రదేశ్, రాజస్థాన్‌లలో తమపార్టీకి పలుకుబడి కలదన్నారు. యు.పి. లో 20 లోకసభ స్థానాలకు, 150 శాసనసభ స్థానాలకు తమపార్టీ పోటీ చేయగలదన్నారు.

—...

పంచ్‌మర్హిలో ప్రాతిపదిక విద్యాసభలు

హైదరాబాదు, సెప్టెం 4

మధ్యప్రదేశ్‌లోని పంచ్‌మర్హిలో ఈనెల 9, 10, 11 తేదీలలో ప్రాతిపదిక విద్యామహాసభలు జరుగుతాయి. కేంద్ర విద్యామంత్రి డా॥ శ్రీమాలి సభా ప్రారంభం చేస్తారు. అఖిలభారత కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ యు.ఎన్. ఢేబర్ అధ్యక్షతవహిస్తారు.

—

రాష్ట్ర మంత్రి మండలి

సమావేశం యీ నెల 15వ తేదీన జరుగుతుందని తెలుస్తున్నది.

రాష్ట్రంలోని వర్తకులకు బొగ్గుపరం సరఫరా

ఈ నెల 15 వరకు దరఖాస్తులు చేరాలని సూచన

హైదరాబాదు, సెప్టెం 4

ఇప్పటి వరకూ రాష్ట్రంలోని బొగ్గుపరం వర్తకులకూ వివిధ యోగదార్లకు సరుకును నెలవారీ కోటాల పద్ధతిమీద కేటాయించడం జరుగుతున్నది కాని 1961 అక్టోబరు 1 వ తేదీ తర్వాతనుంచి వార్షిక కోటాల పద్ధతిపై సరుకు సరఫరా చేయడానికి ఇప్పుడు నిశ్చయించారు. కాబట్టి, ఇటుక, సున్నంబట్టీలకొరకూ ఇంకా ఇతర అవసరాలకు బొగ్గుపరమును ముందాం వాడేవారు తమకు సరకును వార్షిక కోటాపద్ధతిమీద సరఫరాచేసే నిమిత్తం, తమప్రాంతానికిసంబంధించిన పరిశ్రమలు, వాణిజ్య శాఖ అసిస్టెంట్ డైరెక్టరు ద్వారా దరఖాస్తులు దాఖలు చేయాలి. వెంట వెంట బొగ్గుతెప్పించి, కంట్రోలుసరకులశాఖ డైరెక్టరు కార్యాలయంవారు నామినేటుచేసినవ్యక్తులకు వ్యాగన్లలో యీ కార్యాలయంస్థిరపరచిన రేట్లకు సరుకు సరఫరాచేసే నిమిత్తం కొందరు మధ్యవర్తులను నియమించడానికి కూడా తలపెట్టబడినది. పైన పేర్కొన్న పద్ధతి ప్రకారం బొగ్గు వినియోగదార్లనుంచీ, వర్తకులనుంచీ, మధ్యవర్తులనుంచీ కంట్రోలు సరకులశాఖ డయిరెక్టరు కార్యాలయానికి 1931 సెప్టెంబరు 15 వ తేదీ లోపుగా దరఖాస్తులుచేరాలి. నిర్ణీతగడువు తరువాత వచ్చే దరఖాస్తులను పరిశీలించరు. తమ ఇంటి నిర్మాణానికి ఇటుక, సున్నము బట్టీలకొరకు ఒకటి లేక రెండు వ్యాగన్ల బొగ్గుపరం కావల్సిన వారు కూడా దరఖాస్తులు పెట్టవచ్చును. మధ్యవర్తుల కోటాలనుంచి వీరికి సరకు సరఫరాచేస్తారు.

—

సుధారక్ క్లబ్ నూతన పాలక వర్గం

హైదరాబాదు, సెప్టెంబరు 4

గత నెల 27న జరిగిన సుధారక్ క్లబ్ ఎన్నికలో యీ క్రిందివారు నూతన పాలకవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

అధ్యక్షు ఉపాధ్యక్షులు శ్రీయుతులు పి.యం. శాంతయ్య, బి. పెంటయ్యప్రధానసంయుక్త కార్యదర్శులు శ్రీ యుతులు షేక్ భాజా మియా. ఆర్. దేవదాసు కోశాధికారి శ్రీ ఆర్. సుదర్శన్, సభ్యులు శ్రీయుతులు ఎస్. యాదయ్య, ఆర్. రాజయ్య, షేక్ షర్ఫుద్దీన్, ఐ. నరసింహ, ఎస్. కొమరయ్య, పి.యం. శంకరయ్య, బి. అప్పారావు.

మీ బట్టలను చూచి గర్వపడండి

వాటిని డెట్‌తో ఉతకండి

- డెట్‌తో ఉతికిన బట్టలు ప్రకాశవంతముగా మండును.
  డెట్‌లోగల మంకిదినకర్మ ప్రత్యేక ద్రవ్యములు మీ బట్టలను క్రొత్త వారిగానుండి ప్రకాశవంతమవు చేయుచున్నవి.
- డెట్‌తో ఉతికిన అతి తెల్లగా మండును.
  డెట్ సంపూర్ణముగా మురికి వదలే పొడవు మీద డెట్‌తో ఉతికిన బట్టలను ప్రత్యేకముగా మీరు పెట్టవలసినదేమీ లేదు. డెటుతో వస్త్రములకు అధికముగా పనిచేయుటకు బాకటమవలసినదేమీ లేదు. ఎంత వేడనీళ్లలో డెట్‌తో అధికర్ పైచదివి కలదు.
- డెట్‌తో ఉతికినవనగా అధునిక పద్ధతి పై ఉతుకబడిన బట్టలన్న మాట.
  ఉత్కృష్టమైన మరియు మంచిపిటితో కూడా డెట్ శక్తి కలదముగా పనిచేయుచున్నవి.
  అది నిష్పక్షపాతముగా నుదుగు పిచ్చును. డెట్ అన్ని రకములైన దుస్తులను—కూడా, పిల్లల, రేయాన్, నైలాన్—తెలుపని రీతి కలగుచు...మండిని.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లి., బొంబాయి

ఉచితం

ఒక చిల్లర మాయా సబ్బు ప్రతి పెట్ పెద్ద ప్యాకట్‌తో

మావద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ)
(డెమ్మీసైజు 137 పేజీలు) } రూ. 3 మాత్రమే

(2) గోవిందరామాయణము
సీతావియోగము (ఉత్తరాకాండ)
(డెమ్మీసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హాంగర్సు- నవల
(తెలుగు అనువాదము)
డెమ్మీసైజు 311 పేజీలు (పోస్టే

సెంట్రల్ రైల్వే

నోటీసు

ఉందానగర్ - సికింద్రాబాద్ - మేడ్చెల్ సెక్షన్ మీటర్ గేజ్ సర్వీస్ రైళ్ల వేళలు 10-9-61 నుండి మార్చబడుతున్నట్లు యిందు మూలమున ప్రజలకు తెలియపరచబడుతున్నది. దగ్గరి స్టేషన్ నుండి మార్చబడిన రైళ్ల వేళల వివరాలు పొందవచ్చును.

8 వ సంయుక్త వారం!

సంగీతం: పెండ్యాల.

తా॥ ఎన్. టి. రామారావు, వి. సరోజాదేవి, రేలంగి, గిరిజ, కమలాకుమారి.

సాగర్ - హైద్రాబాద్. 2-00, 6-00, 9-30 గం॥

అలంకార్ - సికింద్రాబాద్. 2-30, 6-15, 9-30 గం॥

రామా మోహన్ వరంగల్. నిజామాబాద్.

—విజయ విడుదల.

నగర వార్త

బొలారం బేసిక్ ట్రైనింగు స్కూలులో కృష్ణజయంతి

బొలారంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉపాధ్యాయ శిక్షణ పాఠశాల విద్యార్థులు యీ నెల 2న శ్రీ కృష్ణ జయంతి అత్యుత్సాహంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంలో పురాణ శ్రవణము, ఆధ్యాత్మిక విషయములను గురించి ఉపన్యాసములు, జరిగినవి. విద్యార్థులు గేయములు, గీతాలు పాటలు పాడారు, జయంతి కార్యక్రమానికి విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీ డి శంకర్ అధ్యక్షత వహించారు

సామూహిక ప్రార్థన

శ్రీ గాంధిస్మారకనిధి ఆధ్వర్యమున "పంబగుట్ట"లో 3-9 తేదీ ఆదివారము ఉదయము సామూహిక ప్రార్థన, గాంధేయసిద్ధాంతములతత్వ ప్రచారవిచారణ జరిగినవి. శ్రీ యస్. బాలసుందరము, మల్లయ్య ప్రసంగించిరి. శ్రీ అంజయ్య, జగదీశు, ధనంజయాచార్యులు, రామయ్య, మల్లేశ్వరరావు, సత్యనారాయణరావు వగైరాలుచర్చలలో పాల్గొనిరి జాతీయ గీతముతో సభ ముగిసినది.

స్కిన్ ఆర్ట్సు అసోసియేషన్ సభ్యుల సమావేశం

ఈ నెల 2వ తేదిసాయంత్రం చేలాపురా హుసేనిఆలం చేంగలి ఐజారు ప్రాంతాలకు చెందిన కళాభిమానంగల స్కిన్ ఆర్ట్సు అసోసియేషన్‌కుచెందిన యువకులంతా మున్సిపల్ కార్పొరేటర్లు నజీర్ హుసేన్ అధ్యక్షతన సమావేశమైనారు. సమావేశంలో అధ్యక్షులుచేసిన ప్రసంగంలో ఇలాంటి అసోసియేషన్లు నగరంలో బహుతక్కువని పేర్కొంటూ దీనికి అవసరమైన సహాయం చేయుటకు తాము సంసిద్ధులమని చెప్పారు.

తర్వాత డా॥ యం. ఎల్. సోనీ సాహెబ్ చేసిన ఉపన్యాసంలో ఈ సంఘం గత నెల 28న ఏర్పాటు చేయబడినదని దీనిని నెలకొల్పుటకై శ్రీ వి. మహేశ్‌కుమార్ తీసుకొన్నశ్రద్ధాసక్తులను ప్రస్తుతిస్తూ సంస్థలనుఏర్పాటు చేయటం సులభమని వాటిని పరిరక్షించటం తేలికైనపనికాదన్న అంశము అందరూగుర్తించి దానికై ప్రతివ్యక్తి ఐక్యతను పాటించుట కలవాటుపడాలని సలహా ఇచ్చారు.

వైశ్యహాస్టల్ విద్యార్థి సంఘ నూతన కార్యవర్గం

వైశ్యహాస్టల్ విద్యార్థి సంఘానికి గత నెల 27న జరిగిన యెన్నికలలో శ్రీ జి. కాంతయ్య అధ్యక్షులుగా యెన్నికైనారు, యీ క్రింది వారు కార్యవర్గానికి యెన్నికైనారు. ఉపాధ్యక్షులు శ్రీ యం. ప్రభాకర్ గుప్త; ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు ఎస్. వైకుంఠం, ఏ. శివలింగం.

నాంపల్లి ప్రభుత్వ బహుళార్థక ఉన్నత పాఠశాల

పై ఉన్నత పాఠశాలలో బహుళార్థక ప్రణాళిక క్రింద పార్టుహ్యాండు టైపు రైటింగును ప్రవేశపెట్టుటతో విద్యాశాఖవారు బీదవిద్యార్థుల కృతజ్ఞతకెంతయో పాత్రులైరి. ఇందు దాదాపు (8) సంవత్సరములనుండిఈ విద్య నేర్పబడుచుండెను. కాని ఈసంవత్సరము జూన్‌నుండి యట్టి విద్య రద్దు చేయబడినది. దీనికి ప్రధానోపాధ్యాయులవారు చూపు కారణము క్వాలిఫైడు ఉపాధ్యాయుడులేడని. క్వాలిఫైడు ఉపాధ్యాయుని (1960) జూన్ మాసములో బదిలీ చేయుటకు కారణమేమో తెలియకున్నది. గత సంవత్సర మెట్టి విద్య నేర్పబడెను. ప్రధానోపాధ్యాయుల వారు (1959) సంవత్సరము పదియవ తరగతిలో బాలురను పార్టుహ్యాండు టైపింగ్ ఆప్షనెలుగా తీసుకొనుటకు నిర్బంధించి నేటికి దీనిని బొత్తిగా రద్దు చేసినట్లు తెలియుచున్నది. కావున ప్రభుత్వమువారు ఈ పరిస్థితిని విచారించవలెను. (ఒ. వి.)

శ్రీరామలింగేశ్వర భక్తసమాజము

సెప్టెంబర్ రెండవతేదీ శనివారము రాత్రి 10 గంటలకు శ్రీ ఎంద్రప్రగడ వీరమ్మగారి దేవాలయము లాల్ దర్వాజ బాలాగంజులో పై సంఘ సర్వసభ్య సమావేశం శ్రీ డి. లక్ష్మీరాజు వైద్యగారి అధ్యక్షతన జరిగి ఈ దిగువవారిని సర్వసమ్మతితో ఎన్నుకొన్నది:

ముక్కు అనంతరామయ్య అధ్యక్షులు, నాతెవెల్లి నారాయణ ఉపాధ్యక్షులు, నరసింహదాస్ ద్రావిడం ఉపాధ్యక్షులు, డి. లక్ష్మరాజు(వైద్య) ప్రధాన కార్యదర్శి, మొగిలి లోకనాథం కార్యదర్శి, సి. యాదయ్య ఆర్. లింగంగౌడ్ (సహాయ కార్యదర్శులు), కె. అంజయ్య కోశాధ్యక్షులు, మరో పదముగ్గురు కార్యవర్గ సభ్యులు ఎన్నుకోబడినారు.

రాంమందిర్‌లో సాంస్కృతిక తరగతులు

గౌలీగూడ రాంమందిర్‌లో శ్రావణ మాసములో నిర్వహింపబడిన సాంస్కృతిక తరగతులకు సుల్తాన్ బజార్, గౌలీగూడ వివిధ పాఠశాలలకు చెందిన 300 మంది విద్యార్థులు హాజరయ్యారు. తరగతుల పర్యవేక్షణ ఒక ప్రత్యేక సంఘాధ్యక్షతన జరిగింది. పూనాకు చెందిన శ్రీ ఆనందమూర్తి ది గ్రాస్కర్ ఆయన సతీమణి సుశీలాబాయి తరగతుల విషయంలో మార్గదర్శకత్వము వహించారు.

శారదా గ్రంథాలయ నూతన పాలకవర్గం

చంపాపేట శారదా గ్రంథాలయ సభ్యులు శ్రీ కె. గౌరారెడ్డి అధ్యక్షతన యీ నెల 1న సమావేశమై సంస్థ నూతన పాలకవర్గానికి జరుపుకొన్న ఎన్నికలలో యీ క్రిందివారు యెన్నికైనారు:

అధ్యక్షులు శ్రీజిట్ట అంజిరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ సామబుచ్చిరెడ్డి, కార్యదర్శి శ్రీ నందికొండ పాండురంగారెడ్డి, సహాయ కార్యదర్శి శ్రీ మర్రి మల్లారెడ్డి, కోశాధికారి శ్రీ సామవరసింహారెడ్డి, గ్రంథపాలకుడు శ్రీ సామలక్ష్మారెడ్డి సహాయ గ్రంథ పాలకుడు శ్రీ సామ రాంరెడ్డి ఇంకా అయిదుగురు కార్యవర సభ్యులుగా ఎన్నుకోబడిరి.

సానిక గ్రంథాలయ అథారిటీ సభ్యులు

జంట నగరాలలోని అన్ని పబ్లిక్ గ్రంథాలయాల నిర్వాహక వర్గాల సభ్యులు మొన్న కాచీగూడలోని డి. ఇ. ఓ. కార్యాలయంలో సమావేశమై హైద్రాబాద్ నగర స్థానిక గ్రంథాలయ అథారిటీ సభ్యులుగా యీ క్రిందివారి నెన్నుకున్నారు: వీరు 3 సంవత్సరాలు పదవిలో నుంటారు. శ్రీ యుతులు తోటా నారాయణరావు, రాయ్ మహాబూబ్ నారాయణ్, ఆర్. ఎస్. శాస్త్రి, ఎమ్. పి. అనంత బుచ్చన్న, పండిత్ నరేందర్ జీ, కుమారి సరోజా మేల్కోటే.

గ్రామవార్తలు

రాజకీయ బాధితుల సమావేశము

మానుకోట, సెప్టెంబర్ 4

గత నెల 28 వ తేదీ మధ్యాహ్నం యిక్కడ మానుకోటతాలూకా రాజకీయ బాధితుల సమావేశము శ్రీ గుంటి వీరయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో యీ నిర్ణయాలు చేయబడినవి.

రాజకీయ బాధితులకు ప్రభుత్వము వారు మనిషికొక్కంటికి 10 యకరముల ఖుష్కిగాని, లేక 5 యకరముల తరిగాని యిచ్చుటకు ప్రకటించినది. అట్టి ప్రకటన తర్వాత రాజకీయ బాధితులు అనేక కష్టములు ఖర్చులు భరించి భూములకొరకు దరఖాస్తులు పెట్టుకొనిరి. ఒక సంవత్సరమయినప్పటికీ యింతవరకు మంజూరీ కానందున సభ్యులు తమవిచారము ప్రకటించారు. రాజకీయ బాధితుల పిల్లలకు యిచ్చు స్కాలర్ షిప్‌లను యిస్తూ మరియు విద్యాశాఖవారుఇచ్చు అన్నిస్కాలర్ షిప్‌లు ప్రస్తుతము యివ్వడము లేనందున విద్యాశాఖవారుయిచ్చుస్కాలర్ షిప్‌లు అన్నియు యిచ్చే యేర్పాటు చేయవలయునని ప్రభుత్వమును కోరారు.

ఒక సంవత్సరము కావచ్చినను రాజకీయ బాధితులకు భూములు యిచ్చుటలో తహశీలు మరియు జంగాకు నుండి తగిన శ్రద్ధతీసుకొనబడలేదని అభిప్రాయం ప్రకటిస్తూ యిందుకు తమ విచారమును వెలిబుచ్చుచూ భూముల కేటాయింపులో యే విధమయిన విచక్షణచూపక శ్రద్ధవహించి త్వరలో మంజూరీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజకీయ బాధితుల భూములు మంజూరీ చేయటలోగల యిబ్బందులను రాష్ట్ర ప్రభుత్వముకు నివేదించుటకు యీ క్రింది సభ్యులతో కూడిన రాయబార వర్గము నియమించబడినది.

శ్రీ డా॥ వి. గోపాలరావు. శ్రీ ముత్తినేని చంద్రయ్య, శ్రీ గుంటి వీరయ్య, ప్రహ్లాదు. రాజకీయ బాధితులకు భూములు మంజూరీ చేయుటకు కావలసిన అన్ని వ్యవహారాలు నడుపుటకు యీ క్రింది వారితో ఒక కార్యవర్గమును రాజకీయ బాధితుల సంఘమునకు ఎన్నుకొన్నారు.

డా॥ గోపాలరావు అధ్యక్షులు, ప్రహ్లాదుగారు ఉపాధ్యక్షులు, ముత్తినేని చంద్రయ్యగారు కార్యదర్శి, గుంటి వీరయ్యగారు కోశాధిపతి.

పన్ను మినహాయింపు

హైద్రాబాద్, సెప్టెం 4

1957 సంవత్సరపు ఆంధ్ర ప్రదేశ్ సాధారణ అమ్మకంపన్ను చట్టము 5వ సెక్షన్ లోని 3 - ఆ - సబ్ సెక్షన్ క్రింద యెలక్ట్రికల్ హీయరింగ్ ఎయిడ్స్‌పై విధించెడి అమ్మకంపన్ను మినహాయించినట్టు ప్రభుత్వం ప్రకటించింది.

గోసేవా మండల నూతన కార్యవర్గం

మంచిర్యాల, సెప్టెం 4

గత నెల27న మంచిర్యాల గోసేవా మండల కార్యాలయంలో శ్రీ ఎ హనుమాండ్లు అధ్యక్షతన మండల సభ్యులు సమావేశమై మండల కార్యదర్శి శ్రీ బి యన్. శర్మ అందచేసిన నివేదికపై చర్చ జరిగినపిదప దానిని ఏకగ్రీవంగా ఆమోదించారు. యింతవరకు జరిగిన లెక్కలు మరియు 1956-57; 1957-58; 1958-59; 1959-60; ఆడిట్ చేయబడిన వివరాలు, ఆడిట్ రిపోర్టులు ఆమోదించబడెను. 1960-61 వ సంవత్సరం లెక్కలు లాభ నష్టాలుకూడా రిపోర్టుగా తయారుచేసి నివేదికను ఆడిట్ చేయాలని సభ్యులు సూచించారు. సమావేశంలో శ్రీ సి. మాధవరెడ్డి (మాజీ పార్లమెంటు సభ్యులు) ప్రసంగించారు, అనంతరం మండల్ కుబరిగిన ఎన్నికలలో అధ్యక్ష ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు ఏ. హనుమాన్లు, యం. జనార్దనరెడ్డి, యం. అర్జునరావు ఎన్నికైనారు. యీ క్రిందివారు కార్యవర్గానికి యెన్నికైనారు. ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు కె.వి. రమణయ్య, రామకిషన్ రేణువా, శ్రీయుతులు ఎస్. లక్ష్మీకాంతం, వంగలరాంచౌరాం. బి. ఎస్. శర్మ, యం. వెంకట నర్సయ్య. ముఖ్‌రాం సేట్ సభ్యులుగా ఎన్నికైనారు.

నల్లగొండలో శ్రావణ మహోత్సవము

నల్లగొండ, సెప్టెంబరు 4

గత నెల 28వ తేదీ శనివారము ఉదయము 9 గంటలకు శ్రీ ఉప్పల నారాయణగుప్త తోటలో స్థానిక ఆర్యసమాజ పక్షమున శ్రావణపౌర్ణమీ (రక్షాబంధన) పర్వము మహావైభవముగా జరిగినది. ప్రప్రథమున యజ్ఞము జరిగినది. ఈ యజ్ఞమునకు శ్రీ ఉప్పల నారాయణ దంపతులు యాజమాన్యము వహించిరి. శ్రీ పండిత భద్రదేవు యజ్ఞము చేయించిరి. నగర ప్రముఖులంతా పాల్గొన్నారు. శ్రీ టి. వెంకటనారాయణ నగర పాలకాధ్యక్షులు. వీరు స్థానిక ఆర్య సమాజము యొక్కఅధ్యక్షులుగూడా వీరి అధ్వర్యమున ఈ మహోత్సవము విజయవంతముగా జరుపబడినది. యజ్ఞపూర్ణాహుతిలో శ్రీ ఎర్రమళ్ళ రాజయ్య శ్రీ ఏచూరి కృష్ణమూర్తి విశేషించి పాల్గొన్నారు. శ్రీ కె. వెంకటశామారావు వివిధ అంశాలపై ప్రసంగించారు.

తరువాత ఆర్యసమాజ ప్రధానులైన శ్రీ టి. వెంకట నారాయణ మంత్రిగారగు శ్రీ పెంటోజీరావు ధన్యవాదము లర్పించి వారు. శ్రీ ఉప్పల నారాయణ దాదాపు 2వందలమందికి విందు చేశారు.

శంకరంపేట ఉన్నతపాఠశాల విద్యార్థిసంఘ ప్రారంభం

శంకరంపేట, సెప్టెం 4

శంకరంపేట జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘానికి ఆగస్టు 31న శ్రీ సి. నారాయణరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు హైద్రాబాద్ జిల్లాకలెక్టర్ శ్రీ కె. వాసుదేవరావు అధ్యక్షతవహించారు. జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ గోపాల్ కిషన్ రావు, తహశీలుదారు శ్రీ జనార్దన్ రెడ్డి యీ సందర్భమున ఉపన్యసించారు.

శ్రీ సి. నారాయణ రెడ్డి తమ ప్రారంభోపన్యాసంలో విద్యార్థులు కవిత్వంపట్ల శ్రద్ధవహించాలని కోరారు. ఆయన భారతీయ కవిత్వమెలా అభివృద్ధిచెందిందో వివరించారు. జాతీయ పొదుపుపట్ల శ్రద్ధవహించాలని కలెక్టర్ కోరారు. విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ బసవరెడ్డి నివేదికను చదివారు.

కొప్పల్‌లో అంబర్ చరఖా కేంద్రం ప్రారంభం

నల్గొండ, సెప్టెంబరు 4

చింతపల్లి పంచాయత్ సమితి బ్లాక్‌లోని కొప్పల్ అంబర్ చరఖా శిక్షణా కేంద్రమును నల్లగొండ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జి.ఎస్. రెడ్డి యీ మధ్య ప్రారంభించారు. జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ కె. రామకృష్ణారెడ్డి సభ కధ్యక్షత వహించారు, పంచాయత్ సమితి అధ్యక్షులు శ్రీ డబ్ల్యు. పట్టాభిరామారావు స్వాగతం చెప్పారు. మహిళలు తమ ఆదాయాన్ని పెంపొందించుటకు అంబర్ చరఖా నుపయోగించుకోవాలని యీ సందర్భమున శ్రీ జి.ఎస్. రెడ్డి కోరారు.

కాశీపూర్ లో గ్రామసహాయకుల శిక్షణశిబిరం

మెదక్, సెప్టెంబర్ 4

పదాశివపేట సమితి బ్లాక్‌కుచెందిన కాశీపూర్ లో గతనెల 28వతేదీనుంచి 30వ తేదీవరకు గ్రామ సహాయకుల శిక్షణశిబిరం నిర్వహించబడినది. చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన 50 మంది యువకులకు వ్యవసాయ పశుపోషణ విషయాలలో శిక్షణ ఇవ్వబడినది. గ్రామీణ ఆరోగ్య పారిశుధ్యములనుగురించి వారికి ఉపన్యాసముల ద్వారా పాఠాలు బోధించబడినవి.



సెక్రటేరియట్‌లో రాష్ట్ర ప్రణాళికా వ్యవహారాల సలహా సంఘం 4వ సమావేశం 2 వ తేదీన జరిగింది. ముఖ్యమంత్రి ప్రసంగిస్తున్న దృశ్యం.

(మొదటి పేజీ తరువాయి)

రష్యా. అమెరికాలకు కావించే విజ్ఞప్తిని బెల్‌గ్రేడ్ సమావేశపు తీర్మానాంశం కాకుండా ప్రత్యేకాంశముగా ఉంచాలన్న ఇండియా ప్రతిపాదనను బర్మా, సిలోన్, సైప్రస్ అంగీకరించాయి గాని యుగోస్లావియాతోపాటు అనేక దేశాలు వ్యతిరేకించాయి. ఈభేదాభిప్రాయాలన్నీ యింకా తీర్మానరచనాసంఘ రహస్య సమావేశంలో చర్చకు వస్తున్నాయి.

నేడు కాంగో ప్రతినిధివర్గం కూడా హాజరుకావడంతో బెల్‌గ్రేడ్ సమావేశంలో మొత్తము 25 రాజ్యాలు పాల్గొన్నట్లయింది.

వరంగల్లు నగరంలో దొంగతనాలు

వేలకిమ్మతు నగలు దోచుకోబడ్డ సంఘటనలు

(స్వ.వి)

వరంగల్, సెప్టెంబర్ 4

వరంగల్లు నగరములో దినదినము దొంగతనాలు ఎక్కువవుతున్నవి. ఈ వారంలో నగరములో రెండు పెద్ద చోరీలు జరిగినవి. ఒకటి ఆజంజాహి మిల్లులోని కాటన్ సెలక్టర్ ఇంటిలో కొంతమంది జొరబడి ఆతని మంచము క్రింద గల నగల పెట్టెను ఎత్తుకొనిపోతూండగా అతనులేచి పట్టుకున్నాడు. ఇంటిలోపలఉన్న మరొకడు రాయి విసిరి గాయపరిచాడు. ఇంతలో ఆతని భార్య రాగా మరియొక రాయివిసరగా అది తలకు తగిలిన కారణంగా ఆమె స్పృహ తప్పిపడిపోయి ఆమరుసటి రోజు మహాత్మాగాంధి మెమోరియల్ ఆసుపత్రిలో మరణించినది.

ఈకేసులో ఇంతవరకు ఏవిధమైన అచూకీ తెలియనట్లు పోలీసు కథనం.

ఇక రెండవ కేసు: హన్మకొండలోని కిషన్‌పూరాలోనున్న ఒక గృహములో గత 26 వ తేదీన కొంతమంది జొరబడి అందరి నోళ్ళలో గుడ్డలు కుక్కి వేల రూపాయల విలువచేసే నగలు ఎత్తుకొని పోయారు. పోలీసు వారికి ఇచ్చిన రిపోర్టు ద్వారా తెలుస్తున్నది.

ఈరెండు దొంగతనాలు నగరంలో జరగటంవలన ప్రజలలో చాలా భీతావహము ఏర్పడింది.

ఇదీ కాక చిన్న చిన్న దొంగతనాలెన్నో జరిగినవట కూడా. "జువ్వా" ప్రతి విధిలోనూ జరుగుతున్నది. దానిని కంట్రోలు చేయటానికి ఇంతవరకు ఏవిధమైన చర్యలు తీసుకున్నట్లు కానరావటం లేదు. ప్రభుత్వం ఈవిషయములో తక్షణచర్యలు గైకొనవలయునని కోరబడుతున్నది.

పోస్టల్ గుమాస్తాల సస్పెన్షన్

హన్మకొండ హెడ్ పోస్టాఫీసులో పనిచేస్తున్న ఇద్దరు గుమాస్తాలు కార్యాలయంలో కొట్టుకొన్నందుకుసస్పెండు చేయబడ్డారు. ఈపోస్టాఫీసులో రామచంద్రన్ అను గుమాస్తాకు కంటివద్ద ప్రమాదమైన గాయాలు తగిలి మహాత్మాగాంధి మెమోరియల్ ఆసుపత్రిలో చేర్చబడినారు.

బాలికను చంపినందుకు మరణశిక్ష

వరంగల్ జిల్లా సెషన్సుజడ్జి శ్రీ సి. మురహరిరావుగారు గత బుధవారం రోజు ఇండియన్ పీనల్‌కోడు 302 మరియు 379 సెక్షన్‌లక్రింద పోలోజు కేదారి అనే శాయిపేట గ్రామనివాసికి మరణశిక్ష విధించారు.

ప్రాసిక్యూషన్ కథనంప్రకారము నేరస్థుడు పోలోజుకేదారి శాయిపేట గ్రామంలోని రాజమనే తొమ్మిదిన్నర సంవత్సరముల బాలికను వంటమీద ఉన్న వెండినగలను తీసుకున్న తదనంతరం చంపివేశాడని తెలుపబడింది

ప్రాసిక్యూషన్ తరపున శ్రీ కె. ప్రకాశరావు, నిందితుని తరపున శ్రీ వి. రాజేశ్వరరావు వాదించారు

ప్రకటన

మౌజెమంబాపురం, తా॥ పర్వతగిరి, జి॥ మెదక్ నా భర్త బాలకిష్టు. పేర భూములు ఉండి నామేనల్లుడు రాఘవులు పేర భూముల పట్టా చేయించినాము.

ఇప్పుడు మూడు సంవత్సరముల నుండి రాఘవులు గ్రామములో లేకపోయి మా సంరక్షణ గూడ చేయడంలేదు. అతని పేర నేను అమలు చేసిన భూములు విక్రయించ గలనని అంటున్నాడు. కావున నేను నా బిడ్డ మనుమరాండ్రు ఉండగా అతనికి అమ్మే అధికారంలేదు. కావున కొనే వారలు పై గ్రామములో ఉండే భూములు మావి మా అనుమతి లేనిది కొనవద్దు కొంటే ఆదాలతు చర్యకు బాధ్యులు.

ఇట్లు

సం. రామక్క

జౌజె బాలకిష్టు.

మొకాం: మంబాపురం

వాయిదా పద్ధతిమీద

ఉపయోగకరమైన పరికరములను పొందండి.

* రేడియో (టాన్‌ఫన్క్, బ్రెమెన్స్, పై)
* వాషింగ్ మెషిన్ (అల్విన్)
* ఫ్రిజిడైర్ (అల్విన్); * కుట్టు మిషన్;
* స్కూటర్; * మోటార్ సైకిల్;
* టైప్ రైటర్; * డూప్లికేటర్;
* కూలర్; * సైకిల్; * ఫ్యాన్.

సంప్రదించండి: ఫోన్: 4998

మెసర్స్: సర్దార్‌మల్ సుగన్‌మల్

బ్యాంకర్స్, సుల్తాన్‌బజార్

A. A. హైద్రాబాద్ (ఆం.ప్ర)

నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్, హైద్రాబాద్

లారీల అమ్మకం

హెచ్. టి. యస్. 365 ఫోర్డ్ అండ్ హెచ్. టి. యస్. 315 చెవర్‌లెట్ సెంబర్లు గలిగి నర్వీసునకు పనికిరాని స్థితిలోఉండి ఛేసిస్ మరియు డిస్‌మాన్ టిల్డ్ ఇంజనుకల రెండు లారీలు కొనుటకుగాను 1961 సం॥ సెప్టెంబర్ 18వ తేది. సా॥ 3-00 గం. వరకు ఈ క్రింద సంతకము చేసినవారు టెండర్లను అంగీకరించెదరు. ఈ లారీలను షెక్కర్ నగర్ లో ఉన్న మా ఫ్యాక్టరీవద్ద కార్యాలయము పనిచేయు వేళలయందు తనిఖీ చేయవచ్చును. సదరు టెండర్ యథాతథ పద్ధతిపై ఉండవలెను.

సం॥ × ×

ఫతేమైదాన్ రోడ్, హైద్రాబాద్ (ఆం.ప్ర.) } సేల్స్ అండ్ పర్చేజ్ ఆఫీసర్ ది నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.

యదార్థమైన వేలం

ఆఫ్ మాన్‌జాహి పాయిగాకు చెందిన బాటసారులు నిలుచు ఇల్లు మరియు బృందావనము.

నవాబ్ మొయినుద్ దౌలా స్టేట్ యొక్క రిసీవర్ అండ్ కమిషనర్ వారి ఉత్తర్వుల ద్వారా సి. యస్. నెం. 7 ఆఫ్ 1963

సుల్తాన్ బేగం Vs. జహీర్ యార్ జంగ్

శనివారం (9-9-1961) సా॥ 3-00 గం. లకు ఫరీద్‌విల్లా.

పంపాబాద్ వద్ద ఒక ఎకరము పొలము అందులో ఖాలి, బాటసారులు నిలుచు ఇల్లు.

ఆదివారము (10-9-61) ఉ॥ 10-00 గం. లకు.

సయ్యద్ అలిగూడ వద్ద కల్లు కాంపౌండుకు ఆనుకొనిఉన్న అసిఫ్ నగర్ బాగ్, బంగళాతో సహా.

ఆదివారము (10-9-61) సా॥ 3.00 గం.

దిల్‌సుక్‌నగర్‌కు దగ్గరగాను నిమెంటురోడ్డు నుండి మలక్‌పేటకు రెండు ఫర్లాంగుల దూరములోనుగల మూసేరియోబాగ్ బంగళా మరియు 18 ఎకరముల భూమి అందులో రెండు ఖాళీలు.

ప్రతి ఆస్తి స్థలమువద్దనే వేలం వేయబడి ఎక్కువ పాటదారునిపేర కొట్టివేయబడును.

వివరములకు సంప్రదించండి:

జె. మూసా అండ్ సన్స్

ఆక్షనీర్స్, దివాన్ దేవిడి

హైద్రాబాద్, ఫోన్: 5111.

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

వరంగల్ రైల్వే స్టేషన్‌వద్ద 1961 నవంబర్ 1 నుండి రెండేళ్ళపాటు సైకిల్ స్టాండ్‌ను నిర్వహించడానికి టెండర్లు కోరబడుతున్నాయి. టెండర్లు సీలుచేయబడి "రిజిస్టర్డ్ పోస్టు అక్నాలెడ్జిమెంటుద్వారా" కవరుపై "వరంగల్ స్టేషన్‌వద్ద సైకిల్ స్టాండ్‌కై టెండర్" అని వ్రాసి సికింద్రాబాద్‌లోని సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) కు 16-9-1961 లోపుగా పంపాలి.

వివరాలకు వరంగల్ స్టేషన్ మాస్టర్‌ను గాని సికింద్రాబాద్‌లోని డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంటును గాని కలువవచ్చును.

నేటిరాత్రి నేటిరాత్రి

రాజశ్రీ ప్రొడక్షన్ వారి

శభాష్ రాముడు

(కొత్తప్రింటు) (తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, దేవిక, ఆర్. నాగేశ్వరావు, గుమ్మడి, రేలంగి, గిరిజ.

రాజేశ్వర్ - సికింద్రాబాద్

ఆటలు: 6-00 మరియు 9-30.

నేటిరాత్రి నేటిరాత్రి

విఠల్ ప్రొడక్షన్స్

వరలక్ష్మీవ్రతం (తెలుగు)

తా॥ కాంతారావు, రాజనాల, బాలకృష్ణ, ముక్కామల, సత్యనారాయణ, కృష్ణకుమారి, మీనాకుమారి, అదోనిలక్ష్మి, అన్నపూర్ణ.

దీపక్ మహల్ - హైద్రాబాద్. 3 ఆటలు: 3-00, 6-15, 9-30 గం॥

చిత్రా - సికింద్రాబాద్. 2 ఆటలు: 6-15, 9-30 గం॥

మార్కండేయ - వరంగల్.

గమనిక:- దీపక్ మహల్ - హైద్రాబాద్ లో ప్రతిరోజు 3 ఆటలు.

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

ఆఖరి (3) రోజులు మాత్రమే.

అన్నపూర్ణా వారి

దొంగరాముడు

(కొత్త ప్రింటు) (తెలుగు)

తా: నాగేశ్వర్‌రావు, సావిత్రి, జమున, జగ్గయ్య, రేలంగి, సూర్యకాంతం, ఆర్. నాగేశ్వర్‌రావు.

కమల్ టాకీస్ - హైద్రాబాద్

ఆటలు: 6-00 మరియు 9-30.

8-9-61 నుండి మ్యాట్నీతో ప్రారంభం!

సమష్టి కుటుంబములో అందరి ఆనందానికి దారితీసి ఆదర్శప్రాయమైన అవిటివాని కరుణారసమయ కథ.

శ్రీ సారథి స్టూడియోస్ వారి:

కలసివుంటే కలదు సుఖం

దర్శకత్వం: తాపీచాణక్య.



ఎన్. టి రామారావు, సావిత్రి, రంగారావు రేలంగి, హరనాథ్, గిరిజ, హేమలత, సూర్యకాంతం.

కమల్ ప్యారడైజ్ శ్రీనివాస్

హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

ఆటలు: 2-15, 6-00, 9-30 గం॥

—నవయుగ.

నేటిరాత్రి నేటిరాత్రి

దీప్ ఖోస్లా వారి:

* బట్వారా *

తా: ప్రదీప్‌కుమార్, నిరూపరాయ్, రెహమాన్, శశికళ, జవహర్ కౌల్, జీవన్, లీలాచిట్నీస్, జగ్‌దీష్ సేథి, వాస్తి.

నూతన నటుడు: వి. గోపాల్.

లిరిక్స్: మజూరి దర్శకత్వం: కరుణేశ్ ఠాకూర్ సంగీతం: ఎస్. మదన్

లిబర్టీ & ప్రకాష్

హైద్రాబాద్. మంగళ్ హాట్

నేడు 2 ఆటలు: 6-15, 9-30 గం.

—శ్రీ సిరి కార్పొరేషన్ విడుదల.

Edeted Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd at th Golkonda Printing Press Hyderada A. P.